కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 09, మార్చి 2026 16 పేజీలు




## వైద్యారోగ్యానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:
వైద్యారోగ్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్

2వ పేజీలో...





2 లో..

# ధర్మపురి క్షేత్రంలో వైభవంగా రథోత్సవం

**తరలివచ్చిన వేలాది మంది భక్తులు**

**స్వామివార్లను దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త : ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రామ లింగేశ్వర స్వామి వార్ల రథోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు క్షేత్రానికి తరలి రావడంతో క్షేత్రమంతా భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఉదయం వేళలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ దేవాలయాల్లో అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అభిషేకం,హోమం నిర్వహించారు. మధ్యాహ్నం వేళలో దేవస్థానం ముందు మూడు రథాలను ఏర్పాటు చేయగా, ముగ్గురు స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పూలమాలతో అలంకరించి రథాలపై ఆసీనులను చేశారు. అనంతరం బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



2 లో..

# ఉపాధి హామీలో అక్రమాలకు.. చెక్

**ఇకపై ముఖ గుర్తింపుతో హాజరు**

**ఉదయం, సాయంత్రం ముఖ గుర్తింపు ఫొటోల అప్లోడ్‌ఈ నెల 2వ తేదీ నుంచి ఆరంభం**

**ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు**

ప్రభాతవార్త కోనరావుపేట

ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం హాజరు విధానంలో మార్పులు తీసుకువచ్చింది. ఉపాధి కూలీలు పనిచేసే చోట ఉదయం. సాయంత్రం ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా హాజరు తీసుకుంటున్నారు. ఈ విధానం వల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి కూలీని తమ మొటో అంటే ఫేస్ రికగ్నిషన్‌యాప్ ద్వారా ఫోటోలు తీయాలి ఉదయం యాప్ ద్వారా హాజరు నమోదు చేసిన తర్వాతనే కూలీలు పని చేయాల్సి ఉంటుంది ఆ తర్వాత సాయంత్రం వేళలో నాలుగు నుంచి ఐదు గంటల మధ్యలో మళ్లీ మొబైల్లో ఇడి విధానంలో హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. అది అప్లోడ్ అయితేన్ ఆ రోజు కూలీ




2 లో..

# సారుకు సలాం

**సేవలకు ప్రజల గుర్తింపు**

**సరికొత్త సంప్రదాయం**

**ప్రఫుల్ దేశాయ్ మార్గ్**

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అలుగునూరు 8వ డివిజన్‌లో ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు గౌరవంగా స్థానిక ప్రజలు ఒక రోడ్డుకు ఆయన పేరును నామకరణం చేయడంతో కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా ఆదివారం అలుగునూరులో కొత్త రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మేయర్

## ధర్మపురి క్షేత్రంలో వైభవంగా రథోత్సవం

**మొదటి పేజీ తరువాయి..**

రతాలపై ఆసీనులైన స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందే వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లో నిలబడి ఉండగా, పూజల అనంతరం స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల దర్శన అనంతరం దేవాలయం ముందు నుండి నంది విగ్రహం వరకు రథాలపై ఉన్న స్వామి వార్లను ఊరేగింపుగా తీసుకెళ్లగా, ఊరేగింపులో పాల్గొన్న వేలాది మంది భక్తులు స్వామివార్లపై బుకా గులాలు చల్లుతూ, మరోసారి దర్శించుకున్నారు. క్షేత్రమంతా లక్ష్మీ నరసింహ నామంతో మారుమ్రోగింది. నంది విగ్రహం నుండి తిరిగి స్వామివార్లను దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సాయంత్రం నుండి రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల సందడి కనిపించింది. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. చివరగా చక్రతీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్ఐలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం పాలకమండలి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ "లో అక్రమార్కులకు చెక్!

**మొదటి పేజీ తరువాయి..**

ఉపాధి హామీపనులకు వచ్చినట్లు. తద్వారా తనకు రోజుకు గాను వేతనం వస్తుంది. ఇప్పటివరకు హాజరు విధానం గ్రూపు అంతా కలిసి ఫోటోలు తీసి ఆన్లైన్లో నమోదు చేసేవారు. ఉదయం కూలీలంతా పనిచేసే చోటుకు వచ్చిన తర్వాత వారం ఒకగ్రూపుగా ఫోటో తీసి అప్లోడ్ చేసేవారు. తర్వాత సాయంత్రం కూడ అదే విధానంలో హాజరు వేసేందుకు. గ్రూప్ ఫోటోలు తీసేవారూ కానీ ఈ విదానాన్ని కేంద్రం మార్చేసింది. ఫేస్ రికగ్నిషన్ విధానానికి ఈనెల 2నుంచి శ్రీకారం చుట్టింది.మండలం లో 28గ్రామాల్లో 11237 జాబ్ కార్డులు వున్నాయి వీటిపై 10082 కూలీలు నమోదై ఉన్నారుముఖ ఆధారిత గుర్తింపుతో ఇక్కట్లు జిల్లాలో 6 రోజులుగాఉపాధి హామీ పథకం ద్వారా కూలి పనులకు వచ్చే కూలీల హజరును ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా చేయాలని ప్రభుత్వం నిర్దేశించడంతో క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఒక్కొక్కరిని మొబైల్ ద్వారా ఒక సమయం పడుతున్నదని అంటున్నాడు. ఒక్కోసారి సక్రమంగా అవి బఫ్ట్ కావడం లేదని ఫీల్డ్ అసిస్టెంట్లు పేర్కొంటున్నారు. సెల్ సిగ్నల్ సరిపోక తాము వాడుతున్న ఫోన్లు3జి 4జి కావడంతో సాంకేతికంగా ఇబ్బందులుఎదురవుతున్నాయని వారుచెప్పుతున్నారు.. కూలీలు పనిచేసినా కూడా వారి హాజరు నమోదు కాకపోవడంతో వారికి కూలి డబ్బులు వచ్చే పరిస్థితి లేకుండా పోతోందని ఆందోళన చెందుతున్నారు. ముఖఆధారిత గుర్తింపు విధానాన్ని సులభతరం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు కోరుతున్నారూ 202526 సంవత్సరానికి వంద శాతం పనిదినాలు కల్పించగా, ఇప్పటివరకు పని దినాలు 30 శాతం పూర్తయ్యాయి. ఒక్కొక్క కూలీకి సగటున రూ.264వరకు కూలి వస్తున్నది. అదేవిధంగా ప్రభుత్వం కొత్త విధానల మార్పు చేపట్టింది.

**హాజరు నమోదులో మార్పులు..**

ఉపాధిహామీ పథకం ఆరంభమైనప్పు డు మ్యానువల్ గా హాజరు వేసి ఫీల్డ్ అసిస్టెంట్లు సంబంధిత కార్యాలయానికి రిపోర్టు పంపించేవారు. వాటి ఆధారంగా కూలీలకు డబ్బులు ఇచ్చేవారు. మొబైల్ పోన్ల వాడకం పెరిగిన తర్వాత వాటి ద్వారానే హాజరు నమోదుచేస్తూ వచ్చా రు. ఆ తర్వాత స్మార్ట్ఫోన్లు వచ్చిన తర్వాత ఉపాధిహామీ పథకం సైట్లో హాజరు నమోదుచేశారు. ఈ విధానాల వల్ల క్షేత్రస్థాయిలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. కూలీల హాజరుశాతం ఎక్కువగా చూపి, తవ్వకాల్లో ఎక్కువ తవ్వకాలు జరిపినట్లు చూపి ఉపాధి నిధులను పలువురు దండుకున్నారు. దీంతో హాజరు విధానంలో మరో సారి రెండేళ్ల క్రితం మార్పులు తీసుకు వచ్చింది. కూలీలు పనిచేసే చోట అందరినీ ఉదయం, సాయంత్రం మొబైల్ ద్వారా గ్రూప్ ఫోటోలు తీసి ఎప్పటికప్పు డు అప్లోడ్చేసే విధానాన్ని తీసుకు వచ్చింది. ఈ విధానానికి స్వస్తి పలికిన కేంద్రం తాజాగా ముఖ ఆధారిత గుర్తింపు విధానం తీసుకువచ్చింది

**ఫోటోలతో ఇబ్బందిగా ఉంది**

**ఉపాధి కూలీ శివారెడ్డి**

కోనరావుపే ఉదయం ఉపాధి పనికి పోతే 11 గంటలవరకు ఫోటోలు తీయడం అయిపోయిన తర్వాత పని ప్రారంభిస్తానం మళ్లీ సాయంత్రం పని అయిపోయిన తర్వాత ఫోటోలు తీస్తున్నారు ఫోటోలు సిగ్నల్ లేక గంట రెండు గంటలు పని వద్దే వేచి చేస్తున్నాం ఈ ఫోటోలు తీయడం రద్దు చేయాలని కోరుతున్నాం



**పనిచేయడానికి సమయం సరిపోతలేదు**

**ఉపాధి కూలీ మైసయ్య కోనరావుపేట**



సమయం సరిపోక పని చేయడం తగ్గుతుందని దీంతో కూలి తగ్గుతుంది ప్రభుత్వం ఈ ఫోటోలు తీయడంతో సమయం సరిపోతలేదు సిగ్నల్ వస్త లేదంటూ ఫీల్డ్ అసిస్టెంట్లు చెప్పూ మరింత లేట్ చేస్తే ఎండకు ఇబ్బంది అవుతుంది

**ఉపాధి హామీలు అక్రమాలు జరగకుండా ఈ విధానం**

**ఏపీఓ శ్రీనివాస్**



ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ఈ ఫోటో అప్లోడ్ విధానాన్ని చేపట్టిందని దీంతో కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇబ్బందిగా ఉన్న ఫోటో అప్లోడ్ విధానం అమలు జరుగుతుందని అన్నారు

## మార్చి 22 నుండి అభయ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ఖమ్మం అర్బన్, మార్చి 8(ప్రభాతవార్త)**

ఖమ్మం కార్పొరేషన్ 4వ డివిజన్ యు పి హెచ్ కాలనీలో వెలసి ఉన్న స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్చి 22నుండి నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివావారం శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లిక అంజయ్య మాట్లాడుతూ.. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెల్లి కొండలరావు కోశాధికారి పల్లపు సత్యం గౌరవ అధ్యక్షులు బొల్లి కొమరయ్య గౌరవ సలహాదారులు పల్లె బోయిన చంద్రయ్య మేకల వీరన్న ఉపాధ్యక్షులు బందు వెంకన్న గుగ్గులోత మణికంఠ అల్లిక వీరబాబు రాచకొండ వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి గుగ్గులోతు విజయ సంఘటన కార్యదర్శి పురం తిరుపతయ్య ప్రచార కార్యదర్శి ఐతనబోయిన వెంకటేశ్వర్లు ఉత్సవ కార్యదర్శిలు వల్లపు మల్లయ్య శిల్ప దుర్గాప్రసాద్ బానోత్ మల్సూర్ నాయక్ భువనగిరి వీరయ్య ఆలేటి రామారావు వల్లోజు రాజు ఆలేటి నాగేశ్వరరావు బానోత్ సాలమ్మ ఎర్రోజు ఉమా సరికొండ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం**

**బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితం**

**అవగాహనతోనే ప్రాణాంతక వ్యాధులను జయించవచ్చు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మార్చి 8 ప్రభాతవార్త:**



బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షి తంగా ఉంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలను గర్భాశయ కంఠ క్యాన్సర్ నుండి రక్షి ంచేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన బాలికలందరికీ ఈ టీకా అందేలా వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ పద్ధతుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మహిళల సంక్షేమం కోసం యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సారుకు సలాం

**మొదటి పేజీ తరువాయి..**

కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ , 8వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ డివిజన్లో రోడ్లు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎనిమిదవ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరికొత్త సంప్రదాయం చాలా రోజుల నుండి రోడ్డు, వీధి దీపాలు లేవని ప్రజలు చేసిన విజ్ఞప్తిని స్వీకరించి రోడ్డు నిర్మాణానికి అనుమతితో పాటు వీధి దీపాలు ,ఐమాక్స్ లైట్స్ పెట్టించినందుకు కృతజ్ఞతగా స్థానిక ప్రజలు, నాయకులు కలిసి రోడ్డుకు ప్రఫుల్ దేశాయ్ మార్గ్ గా నామకరణం చేశారు. నగర ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న మున్సిపల్ కమిషనర్ సేవలకు గుర్తింపుగా ఆ రోడ్డుకు కమిషనర్ పేరు పెట్టడం అరుదైన ఘటనగా నిలిచింది. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులను గౌరవించే కొత్త సంప్రదాయానికి ఇది నాంది పలికిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## వైద్యారోగ్యానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి..**

, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం ఆయన ఈ వ్యాక్సినేషన్



ప్రక్రియను ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికతో ప్రజా పాలన సాగుతోందని పేర్కొన్నారు. రెండేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని వెల్లడించారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయ సంఘాలకు రూ.20లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ వివరించారు. గతంలో వ్యాధులు వచ్చాక చికిత్స చేసే వారని, కానీ ప్రస్తుతం ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఈ టీకాలు వస్తున్నట్లు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 3,773 మంది అర్హులైన బాలికలకు వేములవాడ, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రులు, ఎల్లారెడ్డిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య రంగంలో మార్పులు తెస్తు న్నామని, కొత్త ఆసుపత్రుల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. గతంలో లేని విధంగా అనేక మందికి ఎల్‌ఓసిలు మంజూరు చేశామని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తు న్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రజిత, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రతిభకు వేదికైన పీఎం శ్రీ క్రీడా పోటీలు

సుల్తానాబాద్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా స్థాయి పీఎం శ్రీ బాల బాలికల క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి.పోటీలకు ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా ఏఎంఓ డా,,పి.ఎం. షేక్, జిల్లా డీవైఎస్ఓ అక్కపాక సురేష్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని 13 పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడంతో క్రీడా మైదానం సందడిగా మారింది. హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని



తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేట ఉపాధ్యక్షురాలు శోభారాణి, జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## హత్య కేసును చేధించిన పోలీసులు

- ముగ్గురు నిందితుల అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలో జరిగిన భూక్య మోహన్ హత్య కేసును పోలీసులు చేధించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వివాహేతర సంబంధం, బెదిరింపుల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు డీఎస్పీ శ్రీనివాసులు వెల్లడించారు. ఆదివారం వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను తెలిపారు. మృతుడు భూక్య మోహన్‌కు వేములవాడ అంజనీ నగర్‌కు చెందిన నర్స్ బైరి శారద అలియాస్ కళ్యాణితో సంబంధం ఉందని, మోహన్ తరుచూ డబ్బులు డిమాండ్‌చేస్తూ, తమ ఏకాంత దృశ్యాలు, వీడియోలను బయట పెడతానని శారదను బెదిరిస్తూ ఉండేవాడని,ద ఈంతో విసిగిపోయిన శారద తన భర్త బైరి శేఖర్‌తో కలిసి మోహన్‌ను అడ్డుతొలగించుకోవాలని పథకం రచించిందని, ఈ కుట్రలో గుండం రవి అలియాస్ రవీందర్ కూడా సహకరించాడని తెలిపారు. ఈ నెల 4వ తేదీన శారద ప్లాన్ ప్రకారం మోహన్‌ను సిద్ధార్థ కాంప్లెక్స్‌కు పిలిపిచిందని తెలిపారు. అక్కడ పొంచి ఉన్న శేకర్, రవి కలిసి నైలాన్ తాడుతో మోహన్, గొంతు నులిమి హత్య చేశారని తెలిపారు. నిందితులను తిప్పాపూర్ బస్టాండ్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు, వారి వద్ద నుంచి హత్యకు వాడిన బైక్, నైలాన్ తాడు, చాకు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును చేధించిన సీఐ వీరప్రసాద్, ఎస్ఐలు రామ్మోహన్, ప్రేమానందం, కానిస్టేబుల్ బృందాన్ని డీఎస్పీ అభినందించారు.

# రాజన్న ఆలయంలో నాల్గవ రోజు కొనసాగుతున్న శివ కళ్యాణోత్సవాలు

- వైభవంగా రథోత్సవం

- రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నాల్గవ రోజు శివ కళ్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు గావించారు. శివ కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా రాత ఉపాసన, రుద్రహావనం, స్వపనం, రథ ప్రతిష్ట, రథబలి నిర్వహించారు. రథోత్సవంలో ఉత్సవమూర్తులను పెట్టి అందంగా అలంకరించారు. మధ్యాహ్నం మూడున్నర గంటలకు పట్టణ పురవీధుల గుండా వైభవంగా రథోత్సవం నిర్వహించారు. రథోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ రమాదేవి, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ శేఖర్, డీఎస్పీ శ్రీనివాస్, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, ఆలయ అధికారులు, భక్తులు పట్టణ ప్రముఖులు, ప్రజలు, బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులున్నారు.



## ప్రజల వద్దకే ప్రజా పాలన

మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



**మంథని ప్రభాతవార్త:**ప్రజల వద్దకే ప్రజాపాలన చేసే విధంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీ లో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త వేరుగా సేకరించడంతో పాటు హోం కంపోస్ట్ తయారీ చేసి వార్డు ప్రజలకు హోం కంపోస్ట్ తయారీ పై అవగాహనా కల్పించారు. అనంతరం మురికి కాలువలు, రోడ్లు పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్స్ లింగయ్య, మెప్మా సి ఓ లావణ్య, మెప్మా ఆర్.పి లు కాంగ్రెస్ నాయకులు గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్ తో పాటు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల పోలీస్ సేవలు ప్రశంసనీయం : ఎస్సై రమేష్

ఓదెల,ప్రభాతవార్త:

పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ సిబ్బందిని ఎస్సై దీకొండ రమేష్ శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు కఠిన పరిస్థితుల్లో కూడా మహిళా పోలీసులు ధైర్యంగా విధులు నిర్వర్తిస్తూ శాఖకు మంచి పేరు తీసుకొస్తున్నారని ప్రశంసించారు అలాగే మహిళా సిబ్బంది విధుల్లో ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని అభినందించారు పోలీస్ శాఖలో మహిళల పాత్ర ఎంతో విలక్షణం మహిళా పోలీసుల కష్టశ్రేయస్సుతోనే నేడు మహిళల భద్రత, చట్టాల పరిరక్షణ మరింత బలపడుతోంది అన్నారు. మహిళల సేవా భావం, నిబద్ధత, కర్తవ్యనిష్ఠను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు సిబ్బంది రజిత, సుష్మిత, ధనలక్ష్మి శ్రీ, ఏ ఎస్ఐ కిషన్, పోలీసు సిబ్బంది శంకర్, రాజేందర్, రాజు, శివ శంకర్ పాల్గొన్నారు.



## లక్కారంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ అత్తే చంద్రమోళి అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళల పాత్ర కీలకమని, వారికి సమాన అవకాశాలు కల్పించడంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు తొలి అడుగు వేశాయని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం మహిళా వార్డు సభ్యులను, మహిళా అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనవేన స్వప్న, దొరి కోమలత, చిలువేరు నరేష్, అగ్గిమళ్ల కొమురయ్య, కార్యదర్శి దిలీప్, జీపీఓ శారద, అంగన్వాడీ టీచర్ రామ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డికి పరామర్శ



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జులా రామకృష్ణ రెడ్డి ని జగిత్యాల బీజేపీ నాయకులు ఆదివారం పరామర్శించారు.గుజ్జుల రామకృష్ణ రెడ్డికి ఇటీవల శస్త్రచికిత్స జరగడంతో వారిని కరీంనగర్ లో ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బిజెపి సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి, ఏసీఎస్ రాజు, కందుకూరి రవి బాబు, సిపెల్లి రవీందర్, బెజ్జంకి లక్ష్మన్ తదితరులు పరామర్శించారు.

### పుష్కర ఘాటు ఏర్పాటు చేయాలని ఎంఎల్ఏ కి వినతి పత్రం

**బీర్‌పూర్ ప్రభాతవార్త.**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని మంగేల గ్రామంలో గోదావరి నది తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. మరి కొద్ది రోజులలో రాబోతున్న గోదావరి నది పుష్కరాల నిమిత్తం గోదావరి నది వద్ద పుష్కర ఘాటు ఏర్పాటు చేయాలని మరియు గ్రామం నుండి గోదావరి పుష్కర ఘాటు వరకు రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్వార్టర్లో కలిసి విన్నపించుకున్నట్టు తెలిపారు. మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,సర్పంచ్ బనక సతీష్, ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం వార్డు మెంబర్లు చుంచు మల్లేశం,బసనవేణి రాజన్న, పసే రాజేశ్వరి, గురునాథం మల్లేశం, మాజీ ఎంపిటీసీ లస్మయ్య మాజీ సర్పంచ్ శంకర్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బూస మల్లేశం,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

మంథని ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోమవారం మంథని పట్టణంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 400 గంటలకు నూతన ఏర్పాటైన మంథని మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక సమావేశంలో పాల్గొననున్నారు. సాయంత్రం 6 గంటలకు మంథని మున్సిపాలిటీ మజీద్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా మైనార్టీ ముస్లిం సోదర సోదరీమణులకు నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ విజయోత్సవ సభ లో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.

## వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన సలహాదారులుగా అపూర్వ సేవలందించి, రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డినిజగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాద పూర్వ కంగా కలిసి మొక్కను అందజేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**CHANGE OF NAME...**

KUMMARI USHA SRI D/O. KUMMARI KRISHNA. AGE:12 YEARS, OCCUPATION: STU DYING. ADD:6-342,(POST): GUDUR, MANDAL: KAMALA-PUR, DISTRICT : HANU-MAKONDA. PIN: 505102. THAT I HAVE CHANGED MY NAME KUMMARI USHA SRI FROM KUMMARI UHA SRI. SHOULD BE CONSIDERED FOR ALL RECORDS AND TRANSACTIONS.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని దేశాయిపేట వడ్డెర కాలనీ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందన్కల్ గ్రామానికి చెందిన దాసారపు అశోక్ (38) కులవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి సమయంలో మేడిపల్లిలోని తన బంధువు దాసారపు రాజయ్య ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై దేశాయిపేట వైపు వెళ్తుండగా దేశాయిపేట వడ్డెర కాలనీ శివారులో రోడ్డుపక్కన ఉన్న కల్వర్టు సిమెంట్ పైపును ఢీకొట్టాడు. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి అన్న దాసారపు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ శంకరన్న తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని గృహప్రవేశం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం ఆదివారం చేపట్టగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్య తరగతి ప్రజల కల సహకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడం వలన రాష్ట్రం నలుమూలల నుండి అలాగే వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఎక్కువ ఉంది ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఓదెల మల్లన్న ను కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినాను

## ఐటిఐ మైదానంలో మహిళా దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఐటిఐ మైదానంలో ధాత్రి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో ఐటిఐ మైదానంలో మహిళల కోసం కనీస సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించారు. మైదానంలో సానిటేషన్, వీధి దీపాల ఏర్పాటుపై మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. వాకర్స్ అందరికీ మెరుగైన వసతులు అందుబాటులోకి తెస్తామని పేర్కొంటూ, మహిళా సోదరీమణులకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కోరుట్ల బస్సుస్టాండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కోరుట్ల, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కోరుట్ల బస్టాండ్ లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..వారి యొక్క గొప్పతనం గురించి వివరించారు. మహిళ కండక్టర్ ఉద్యోగులను, రెగ్యులర్ ప్రయాణికులు, బస్ స్టాండ్ అవుట్సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, శాలువాలు, బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ గంగారాం, అకౌంట్స్ సూపర్డెంట్ బాబు, మెకానికల్ సురేందర్, సెక్యూరిటీ విభాగం, ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



భీమారం, ప్రభాతవార్త :

మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెన్నమనేని నర్సింగరావు తల్లి చెన్నమనేని అండాలు శనివారం సాయంత్రం మృతి చెందారు . విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం రాత్రి మన్నెగుండెం గ్రామానికి చేరుకుని చెన్నమనేని అండాలు గారి భౌతిక దేహానికి నివాళులర్పించారు. అనంతరం నర్సింగరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు,

## శ్రీ హనుమాన్ మందిరం పునర్నిర్మాణానికి భూమి పూజ



భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ మందిరం పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణం కోసం భీమారం గల్ఫ్ సభ్యులు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా చందాలు సమకూర్చి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని అందంగా నిర్మించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం గల్ఫ్ సభ్యులు, గ్రామంలోని అన్ని కుల సంఘాల సభ్యులు, సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.






## జిల్లా దివ్యాంగ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లంకదాసరి దేవదాసు

కథలాపూర్ ప్రభాతవార్త



ఆదివారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రం లో దివ్యాంగ స్క్రీనింగ్ కమిటీ,గిదీబితి,జిల్లా లోని అన్ని సంఘాలు సంయుక్తంగా జిల్లా దివ్యాంగ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ గా కథలాపూర్ కు చెందిన లంకదాసరి దేవదాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జాక్ చైర్మన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పజెప్పిన ఈ పదవికి పూర్తి భాధ్యత వహిస్తూ దివ్యాంగులు ఎదుర్కొనే అన్ని సమస్యలపై పోరాడుతానని,అందరికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ నాకు అప్పచెప్పిన ఈ బాధ్యతకు పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘము నాయకులు మాదాసు ప్రవీణ్,గిదీబితి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,స్క్రీనింగ్ కమిటీ సభ్యులు. బాబుజాన్,నులుగొండ భాస్కర్,శ్రవణ్,అన్ని మండలాల దివ్యాంగ నాయకులు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ శ్రీదేవి, జిల్లా కలెక్టర్ సత్య





ప్రసాద్ ఆదేశాల మేరకు, ప్రజాపాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద హ్యాపీ సండే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, కమిషనర్ రవీందర్ రవీందర్ ,వైస్ చైర్‌పర్సన్ మహమ్మద్ షాహేద్ ఉల్ అహద్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు, సిబ్బందికి నిర్వహించిన మ్యూజికల్ చైర్ ఆటలు ఉత్సాహాన్ని నింపాయి. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మున్సిపల్ ప్రాంగణంలో మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, వైస్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లు ఇతర సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. ప్రతి మహిళా ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలన్నారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ నేటి మహిళలు పైలెట్లుగా, డాక్టర్లుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. కమిషనర్ రవీందర్ గారు మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళలకు సమాజంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పిల్లలకు చిన్నతనం నుండే సంప్రదాయాలను, పర్యావరణ స్పృహను నేర్పించాలని సూచించారు. అధికారులు విధి నిర్వహణలో బిజీగా ఉన్నా, కుటుంబ సభ్యుల సహకారం వల్లే ప్రశాంతంగా పని చేయగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:

✓ ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక మూడవ రోజు ఒడ్యాడ్ గ్రామంలో తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా వేయడం ద్వారా గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామం మొత్తం స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒడ్యాడ్ గ్రామంలో సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, వీఓ ప్రమోద్, కారోబర్ గంగానర్సయ్య, వినోద్, ప్రదీప్, గంగారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలి

**◆జిల్లా కలెక్టర్ హరితను సన్మానించిన ఎమ్మెల్యే కోవాలక్ష్మి, మహిళలు**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8, ప్రభాతవార్త:** నిర్ణయాత్మక శక్తిగా మహిళలు ఎదిగినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కే.హరిత పునరుద్ఘాటించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని వాసవి ఆలయంలో క్లబ్ అధ్యక్షుడు ఉదయ బాబు అధ్యక్షతన నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సాధికారిత సాధ్యం కావాలంటే స్వతహాగా నిర్ణయాలు తీసుకుని ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. చదువు, అధికారం అనే రెండు కళ్ళలాంటి అంశాలు ఇటువంటి దానిని సుసాధ్యం చేస్తాయని తెలిపారు. ప్రతి మహిళ చదువుకొని తన కాళ్ళ మీద తాను నిలబడాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. ఒక ప్రణాళికతో మహిళలు ముందుకు సాగాలన్నారు. గతంతో పోలిస్తే రాజకీయ రంగాల్లో మహిళలు కొంత రాణిస్తున్నారని మరింత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న సహాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని ముందుకు



సాగాలని చూపించారు. జిల్లాలో మహిళల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటికీ మహిళల ఆలోచన తీరు పూర్తిగా మారడం లేదని, అలా మారి ఆర్థికంగా బలోపేతం జరిగినప్పుడే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం క్లబ్ సభ్యులు జిల్లా కలెక్టర్ కె.హరిత తో పాటు, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, ఎస్టిఓ కరుణశ్రీ మహిళా సంఘం సభ్యురాలు స్వరూపలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బాల శ్రీనివాస్, కోశాధికారి కలకుంట్ల శ్రీధర్, క్లబ్ అంతర్జాతీయ ఉపాధక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్ చిలువేరు వెంకటేశ్వర్లు, గంధం శ్రీనివాస్, పట్టణంలోని మహిళలు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌కు సన్మానం

**చందుర్తి ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సిరి వెన్నెల ను ఎస్సై రమేశ్ ఆదివారం ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ప్రదర్శిస్తున్న నిబద్ధతను గుర్తిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ...సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్ట లేనిదని కొనియాడారు. నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో సవాళ్లను ఎదుర్కొంటూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై సతీష్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా మహిళా దినోత్సవ వేడుకలు

**క్రీడా పోటీల్లో సత్తా చాటిన అతివలు**

**చాంపియన్లుగా నిలిచిన మన పెద్దాపూర్ మహిళలు**

**బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మి నరసయ్య**

**జూలపల్లి,ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దాపూర్ గ్రామంలో మహిళలకు ఘనంగా క్రీడా పోటీలు నిర్వహించారు. బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మినరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళల కోసం రన్నింగ్, స్పూన్ రేస్, స్కిప్పింగ్, టగ్ ఆఫ్ వార్ వంటి వివిధ రకాల ఆటలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాడి లక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త దాడి రాజయ్య బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా, ఇలా క్రీడల్లో పాల్గొని తమ ఉత్సాహాన్ని చాటుకోవడం నిజంగా అభినందనీయం అని అన్నారు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ఆ గ్రామంలోని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని తాను బలంగా నమ్ముతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్లల లావణ్య, సంకేండ్ల శోభ, సైనస్ తో పాటు పెసర అనిల్, మూడపెల్లి బాలకృష్ణ, పెసర రాజు, కొండపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు. తమ కోసం ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పై గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆటపాటలతో ఎంతో సంతోషంగా గడిపారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా సాగిన ఈ వేడుకలో గ్రామస్తులందరూ ఉత్సాహంగా పాలుపంచుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల పట్ల గౌరవంతో పాటు వారికి వినోదాన్ని పంచే లక్ష్యంతో నిర్వహించిన ఈ క్రీడా పోటీలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

# కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**సింగరేణి సి అండ్ ఎండీని కలిసిన కూనంనేని సాంబశివరావు**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



సిఎండికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని ,

సింగరేణి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు బొగ్గు ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కోరారు. శనివారం కొత్తగూడెంలో పర్యటించిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ని ఆయన సింగరేణి ప్రధాన కార్యాలయంలో కలిసి పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కొత్త కోల్ బ్లాకుల సాధనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి పెంపుతో పాటు కార్మికుల సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, వారి సమస్యలను పరిష్కరించకుండా ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కష్టమని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల గృహ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్మికుడికి స్వంత ఇల్లు నిర్మించుకునేలా ప్రత్యేక పథకం అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ పథకం కింద ప్రతి కార్మికుడికి రూ.30 లక్షల వరకు వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా కార్మికులకు లభించే పెర్క్స్ పై విధించే ఆదాయపు పన్నును యాజమాన్యమే భరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనారోగ్య కారణాల వల్ల మెడికల్ బోర్డు ముందు హాజరుకావాల్సిన కార్మికులు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న పలువురు కార్మికులను ఇప్పటికీ పిలవకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏసీబీ విచారణతో సంబంధం లేకుండా పాత విధానంలోనే మెడికల్ బోర్డును నిర్వహించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. మారుపేర్లు ఉన్న ఉద్యోగుల డిపెండెంట్లకు సంబంధించిన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కూనంనేని సూచించారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుపై కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇక ఇటీవల ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సింగరేణి సంస్థ ప్రత్యేక సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి, చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రాంతీయ అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కార్మిక సంఘాలు కూడా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాయని కూనంనేని తెలిపారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి రెండూ సమానంగా ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులకు సన్మానం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విధుల్లో రాణిస్తున్న మహిళా పోలీస్ అధికారి మరియు సిబ్బందిని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఘనంగా సన్మానించారు. మహిళల సేవలను కొనియాడుతూ వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మహిళా సిబ్బందికి జ్ఞాపికలు (షీల్డ్స్) మరియు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఎసై రమేష్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.



## తేలుకుంటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు, వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలు, గ్రామ మహిళా వార్డు సభ్యులందరినీ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు, క్రీడలు, వైద్యరంగం వంటి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. అనంతరంమహిళలకు మ్యూజిక్ చైర్ ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు అడ్డగుంట కుమార్, గొడిసెల కృష్ణ, నాయకులు సంగెం వేణుగోపాల్, బొట్ల వెంకటేష్, కారో బార్ పాడేటి సతీష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా మల్లన్న బోనాలు

70వేల బోనాలతో మొక్కులు చెల్లింపు.









**మెట్పల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండో అతి పెద్ద మల్లన్న స్వామి బోనాల జాతర జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మొట్ట మొదటి సారి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. బోనాల ఉత్స వానికి వచ్చే భక్తులకు త్రాగు నీటి సదుపాయాన్ని సర్పంచ్ చేపూరి సుమలత జీవనరెడ్డి స్వంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిక్కిరిసి పోగా.. భక్తులు ఉపవాస దీక్షలు బూని నియమనిష్టలతో వండిన బోనాలను స్వామి వారికి సమర్పించి, మొక్కులు చెల్లిం చుకున్నారు. సాయంత్రం ఒకే సారి సుమారు 70 వేలకు పైగా భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసిన అనంతరం మల్లన్నకు బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. గొర్రెపిల్లలను, బెల్లంను మల్లన్న స్వామికి కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, పోతురాజులు, ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బోనాల అనంతరం రథోత్స వాన్ని కన్నుల పండువగా నిర్వహించగా, జాతర ఉత్స వంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, తదితర ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా.. మెటువల్లి డీఎస్పీ రాములు నేత్రుత్వంలో, మెటుపల్లి, కోరుట్ల సిఐ లు అనిల్ కుమార్, సురేష్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐ లు కిరణ్ కుమార్, చిరంజీవి, పోలీసు సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బాలికలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి
# ఇష్టపడి చదువుకోవాలి

## కొత్త మార్కులు సాధించడానికి కృషి చేయాలి

### జిల్లా విద్యాధికారి రాము



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** బాలికలు చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము పిలుపునిచ్చారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ పాఠశాలలో, రోటరీ క్లబ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతు న్న61 మంది బాలికలకు పునర్వినియోగ సానిటరీ ప్యాడ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవోరాము మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు రుతుక్రమ సమయంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. ఇలాంటి పునర్వినియోగ కిట్లు పంపిణీ చేయడం వల్ల అటు పర్యావరణానికి, ఇటు ఆర్థికంగానూ ఎంతో మేలు జరుగుతుందని రోటరీ క్లబ్, ఎస్బీఐ చేస్తున్న సామాజిక సేవలను ఆయన అభినందించారు. అనంతరం ప్రముఖ గైనకాలజిస్టులు డాక్టర్ అరుణ, డాక్టర్ హరి తబాలికలకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. కిట్లను ఎలా ఉపయోగించాలి, పరిశుభ్రత ఎలా పాటించాలి అనే అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులుచాల కృష్ణ, రాజు, కార్యక్రమ సమన్వయకర్త విద్యా దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీదేవి, శ్రీలత, షబానా, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిబిరం

## 52 మంది మహిళలకు రక్త పరీక్షలు

**ముత్తారం, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హెల్త్ మిషన్ 100 కార్యక్రమంలో భాగంగా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ వైద్య పరీక్షలు ప్రారంభించారు. ఈ శిబిరంలో 52 మంది మహిళలకు సుమారు 30 రకాల రక్త పరీక్షలు నిర్వహించి, నమూనాలను పెద్దపల్లి టీ హబ్‌కు పంపించారు. ఆరోగ్య సేవలను బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దొంతిరెడ్డి లలిత రెడ్డి, సూపర్వైజర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ రవీందర్, స్టాఫ్ నర్స్ నరసమ్మ, మహిళా ఆరోగ్య కార్యకర్త స్రవంతి, ఆశా కార్యకర్తలు స్వప్న, సంధ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



# రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులకు చర్యలు తప్పవు

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగ్ రావు



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులకు కఠిన చర్యలు తప్పవని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ను తిమ్మాపూర్ గ్రామాలలో ఆదివారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం చేతికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని, నిందితులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో తెలంగాణా ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని, ఈ క్రమంలో ఇలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అన్నారు. భారత దేశానికి వన్నె తెచ్చిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, రాష్ట్రాన్ని ప్రగతిపతంలో నడిపిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలను నిందితులను ఉపేక్షించమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ ర్యాంకర్‌కు ఘనంగా సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల ఆలిండియా యూపీఎస్సీ సివిల్స్ లో 748 ర్యాంకు సాధించిన సోదరి రాహుల్ ఆదివారము జగిత్యాల లోని ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవా సదన్ అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం శివశంకర్ మాట్లాడుతూ గురువులకు కీర్తి తెచ్చి పెట్టింది శిష్యుల వలనేనని గురువు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచక పోవాల్సి కానీ ప్రతిభావంతులైన శిష్యులను తయారు చేయగలరని అన్నారు సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన జగిత్యాల జిల్లా రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన పూదరి గంగ లక్ష్మి మల్లేశం కుమారుడు రాహుల్ కష్టానికి తగ్గట్లుగా ఫలితం దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్య శంకర్ కాలగిరి బాపురెడ్డి ఎలిమిలి సత్తయ్య కస్తూరి రాధా కిషన్ బాలకృష్ణ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అనంతరం అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ మార్గదర్శి ముద్దు రామకృష్ణయ్య జీవిత చరిత్ర పుస్తకం సివిల్ ర్యాంకర్ పూదరి రాహుల్ కు అందించారు

# 1415 ఏండ్లలోపు బాలికలు హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:జిల్లాలోని 14 నుంచి 15 ఏండ్ల వయసులోపు బాలికలకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు హెచ్ పీ వీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ , మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు ఆడపిల్లల తల్లిదండ్రులు బాధ్యత వహించి హెచ్ పీ వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని పిలుపు ఇచ్చారు . జిల్లాలో 3, 773 మంది బాలికలను గుర్తించారని, బాలికల తల్లిదండ్రులు గుర్తింపు కార్డుతో వచ్చి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి,



వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ పంపిణీ మొదలు పెట్టామని తెలిపారు.మహిళా దినోత్సవ వేడుకలుఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ ఓ రజిత, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేకే.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో కందుకూరి మనోజ్ గౌడ్ సహస్ర నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.కేక వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు టోనీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పరాభవనామ ఉగాది కవి సమ్మేళనం

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం ఈనెల 18 న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం లో నిర్వహించ నున్నట్లు మానేరు రచయితల సంఘం ప్రతినిధులు ఆడెపు లక్మన్ తెలిపారు.సంప్రదాయాన్ని అనుసరించి ఉగాది కవి సమ్మేళనం నిర్వహించేందుకు మానేరు రచయితల సంఘం సంకల్పించింది అన్నారు. ఆసక్తి గల కవి, రచయితల నుంచి ఉగాది కవితలను ఆహ్వానించినట్లు తెలిపారు.పండుగ నేపథ్యం, ప్రాశస్త్యం, జన జీవనం పై ఋతువులో మార్పుల ప్రభావం, రాబోయే కాలంలో సాంఘిక జీవనం ఎలా ఉండాలని ఆశిస్తూ.. పండుగ, ప్రజల్లో కొత్త మార్పులకు చోటు కల్పించాలనే ఆకాంక్షతో ఉండాలన్నారు.కవులు తమ కవితలను మార్చి 15 లోపు 98491 57752 నెంబర్ కు వాట్సప్ లో పంపించాలి ని తెలిపారు.గతం లో గానం చేసినవి, పత్రికల్లో అచ్చయినవి కాకుండా నూతనంగా, నవ్యత్వం ఉట్టి పడేలా కవితల రచనలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో రచయితల సంఘం నాయకులు గెంట్యాల భూమేశ్ ,డాక్టర్ కందేపి రాణీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



గములో పురుషులకు దీటుగా ముందుకు సాగాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.రేపాక గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మల్లేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలోగ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేతో పాటు వారి సతీమణి డాక్టరు కవ్వంపల్లి అనురాధకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.సమావేశములో ముందుగా డాక్టరు అనురాధతో పాటు మహిళా మణులను శాలువతో సత్కరించారు.కేకు కట్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పురుషులు మహిళలను చులకనగా చూడటం మానుకోవాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ కనకరాజుతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## 15వ వార్డులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: పట్టణంలోని 15వ వార్డు లో అంబేద్కర్ నగర్ చౌరస్తాలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకల ను కౌన్సిలర్ కూర భాగ్యలక్ష్మి ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహిళా దినోత్సవ సందర్భంగా పరిశుద్యం కార్మికులను,ఆశ వర్కర్లను,ఆర్.పి.లను,ఘనంగా సన్మానించారు. మహిళల అభ్యున్నతి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్,కూర శ్రీధర్, వార్డు అధ్యక్షులు గొట్టే అంజయ్య, మెట్ట రాజ్, సిరిగిరి పద్మారాణి, మురళీమోహన్,మహిళా అధ్యక్షురాలు వద్లూరి లక్ష్మి ్మ, గంగపుత్ర మహిళా అధ్యక్షురాలు ముదారి లక్ష్మీ ్మ, గౌటి లలిత,ఆకునురి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, కాగ్నిజెంట్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన "ఇన్నోవేషన్ ఎక్స్ ప్రెస్" రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు పొన్నాల లోహిత, కోల లాస్య ప్రియ లు అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమం సికింద్రాబాద్ తెలంగాణ గార్డెన్ హాల్లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్ర వ్యాప్తంగా 272 మంది విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా, అందులో నుంచి అత్యుత్తమ 65 ఆవిష్కరణలను ఎంపిక చేసి వారికి తుది పోటీని నిర్వహించారు. నిర్వహించిన పోటీలలో గైడ్ టీచర్ సంపత్ కుమార్ మార్గదర్శకత్వంలో పాఠశాలకు చెందిన పొన్నాల లోహిత, కోల లాస్యప్రియ విద్యార్థినులు రూపొందించిన "వంటమిత్ర" అనే వినూత్న ఆవిష్కరణతో అద్భుతమైన ప్రదర్శన చేసి మొదటి స్థానాన్ని దక్కించుకున్నారు. విజేతలకు 10 వేల నగదు తో పాటుగా, జ్ఞాపికను అగస్త్య ఫౌండేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బలరాం, నటేష్ లు అందజేశారు. వైజ్ఞానిక ప్రదేశంలో ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు లతోపాటు ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.




## మండలములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రముతో పాటు జంగంరెడ్డిపల్లె,తాళ్లల్లపల్లె వెల్జీపూర్,చిక్కుడువానిపల్లె తదితర గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా అధికారులను,గ్రామాల పంచాయతీ సిబ్బందిని శాలువాతో సత్కరించారు.మహిళలు పురుషులతో సమానంగా అన్ని హక్కులు కలిగి ఉన్నారని, వినియోగించుకోవాలని పలువురు సర్పంచులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సిరిసిల్ల అశోక్, సర్పంచులు రాజు,సునీత, కనకరాజు,నవీన్ కుమార్,కళ్యాణ్, మహిళా అధికారులు, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రధాని ఉజ్వల యోజన ద్వారా మహిళలకు సిలిండర్ల పంపిణి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోజాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా పేద మహిళలకు ఆదివారం ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు.ముందుగా బిజెపి నాయకులు గూడెపు పల్లె మహిళా సర్పంచ్ గూడెల్లి స్వప్న, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొలగూరు ముత్తక్కను మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనిల్,జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మేకల మల్లేశం,బత్తిని సాయి గౌడ్,అమ్ముల అశోక్, దుద్దెడ రాజు,శంకర్ రావు,కమలాకర్ రావు, పయ్యావుల బాలయ్య, పికాసి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు..



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇందులో గ్రామానికి సంబంధించిన వివిధ రంగాలకు చెందిన మహిళలను,ఉద్యోగస్తులను,గ్రామ మహిళా వార్డు సభ్యులను, గ్రామ పంచాయతీ సిబ్బందిని, అంగన్వాడి సిబ్బందిని, ఆశా వర్కర్లు,మహిళ సంఘాలనాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్,ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,నాయకులు జాల్గం ప్రవీణ్, మచ్చ శ్రీనివాస్,ఆనందం,ఆసాని సత్యనారాయణ రెడ్డి,వార్డ్ మెంబర్లు,నాయకులు,గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు కృషి

**⊙జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**

**⊙నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:





మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సభ్యులు మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వాణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళా సాధికారితకు విద్య ఎంతో కీలకమన్నారు. జిల్లా కలెక్టరెట్ లో అదనపు కలెక్టర్ బి ఎస్ లత ను అరుణ, సభ్యులు కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగారామకృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణ, సతీష్ కుమార్, రాజు, భాగ్య, విజయ, లక్ష్మి, గీత, రజిత, సాకేతా, మల్లేశం, మమత, జల, సుజన, లావణ్య, లయాప్రియ, గంగభవాని, సతీష్, లహరి, మరియా, ఇంద్రజ, శ్రావణి, స్వప్న, పద్మ, శాంత, మంజుల, లత లాస్యప్రియ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ సాధించిన తిర్మలాపూర్ మహిళ

మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం

కొడిమ్యాల ప్రభాతవార్త :



మహిళా దినోత్సవం సందర్భంగా పీహెచ్‌డీ పట్టా సాధించిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శైలజను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సామాన్య గీత కార్మికుల కుటుంబంలో జన్మించిన శైలజ ఎన్నో అడ్డంకులను అధిగమిస్తూ, పేదరికాన్ని జయిస్తూ విద్యలో అత్యున్నతమైన డాక్టరేట్ పట్టాను సాధించడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. కుటుంబ బాధ్యతలను నిర్వహించుకుంటూనే విద్యలో పట్టుదలతో ముందుకు సాగి కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్రం విభాగంలో పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ప్రాథమిక విద్య నుంచి స్నాతకోత్సవం వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకుని ఉన్నత స్థానాన్ని అందుకోవడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. స్త్రీలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, అవకాశాలు లభిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని శైలజ నిరూపించిందని వారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ తైదల అంజయ్య, కార్యదర్శి నవీన్ మరియు గ్రామ పెద్దలు శైలజను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్రిపెల్లి శంకర్, గంగుల మల్లేశం, తైదల లక్ష్మణ్, ధర్మపురి, సాయి, వినోద్, సత్యం, మహేష్, అంజయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**56 మంది విశిష్ట మహిళలకు సన్మానాలు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ధర్మపురి సి. డి. పి. వో. బి. వాణిశ్రీ, బీసీ మహిళా జేఏ సి జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, న్యూట్రిషియన్ బద్ది పవిత్ర, విద్యావేత్త ఎం. ప్రణీత రెడ్డి, ఐ. సి. డి. ఎస్. సుప్రవైజర్ శైలజ, వయోవృద్ధ చట్టం సెక్షన్ అసిస్టెంట్ పద్మజ, ఏ. సి. డి. పి. వో. మోనిక సామజిక సేవకురాలు బక్క శెట్టి లక్షి ్మ, రజిత, శ్యామల, కాంతమ్మ, జమున , లత, నీలిమ, అంజలి, తధితర 56 మంది విశిష్ట మహిళలను మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డిల చేతుల మీదుగా శాలువాలతో, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరము అంతర్జాతీయ మహిళా దినోత్సవం నినాదం ఇంగ్లీష్ లో గివ్ టూ గేన్ అని, అంటే ఇస్తేనే సాధిస్తాం, పంచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అనే సందేశం అన్నారు. సమాజం లో మహిళలందరూ మహా రాణుల్లాగా వెలుగొందుతూ తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుకోవాలని కోరారు. మహిళా చట్టాలపై, వృద్ధుల సంరక్షణ చట్టంపై న్యాయవాది సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సఖీ సేవలపై సఖీ అడ్మినిస్ట్రేటర్ కే. లావణ్యలు వివరించారు. భరోసా చట్టం పై రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి, పచ్చధనంపరిశుభ్రత పై రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, పొదుపు పై రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్, వ్యవసాయ మార్కెట్ అంశం పై రిటైర్డ్ మార్కెటింగ్ గ్రేడ్ వన్ సెక్రటరీ గౌరి శెట్టి విశ్వనాతం లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, అస్సోసియేట్ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావు, సంయుక్త కార్యదర్శి ఎం. డి. యాకూబ్, నాయిని సంజీవ రావు, ఉప్పుగళ్ళ మురళి, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బాల్, యాకూబ్ హుస్సేన్, ధర్మపురి అధ్యక్షులు గంగాధర్, బుగ్గారమ్ కార్యదర్శి దుబ్బేశం, పట్టణ మానాల కిషన్, కోరుట్ల అధ్యక్షులు ,పబ్బా శివా నందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, మల్యాల అధ్యక్షులు ముకుంద దేవా రెడ్డి, గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి,, రాయికల్ అధ్యక్షులు యేన్నమనేని వేణుగోపాల్ రావు, సీనియర్ సిటీజీన్స్ జిల్లా, డివిజన్, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి లక్కం రాజ్యలక్ష్మి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన రాష్ట్రవ్యాప్త మహిళా ప్రతినిధులను అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అసోసియేషన్ కన్వీనర్ డి. మోనిక మాట్లాడుతూ సమాజ సేవలో నిరంతరం కొనసాగాలంటే మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంకితభావంతో పనిచేసే మహిళలను గుర్తించి గౌరవించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆమె పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో వృద్ధులకు ప్రభుత్వ అతిథి గృహాల్లో తక్షణ వసతి కల్పించాలని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఖివృద్ధుల సహాయనిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, స్థానిక సంస్థలైన జీపీలు, మున్సిపాలిటీల్లో వృద్ధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీఐ ప్రెసిడెంట్ లక్కం రాజ్యలక్షి ్మ, వైస్ ప్రెసిడెంట్ కుందారపు లావణ్య, కర్నాల విజయ, కుందారపు గంగాధర్, గ్రామ సర్పంచ్ నల్ల కవితా స్వామి రెడ్డి , ఉప సర్పంచ్ ఎడమల లావణ్య సత్తయ్య , జగిత్యాల రూరల్ మండలం అన్నపూర్ణ మండల సమాఖ్య అధ్యక్షులు మారుసత్తవ్వ , గ్రామం లోని ఆశా వర్కర్లు తరుణి, లతా శ్రీ, రాజేశ్వరి, గ్రామ సంఘం పాల



# జగిత్యాల వార్త



## గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించిన జగిత్యాల రూరల్ సి.ఐ

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని పలు పుష్కర ఘాట్లను జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ బీర్పూర్ మండల ఎస్ ఐ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్లను సందర్శించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ తరపున చేయవలసిన పలు ఏర్పాట్ల కోసం పరిశీలన చేశారు. పార్కింగ్, అవుట్ పోస్ట్, చెక్ పోస్ట్, కంట్రోల్ రూమ్, సిబ్బందికి కావలసిన సౌకర్యాలు మరియు ఇతర సౌకర్యాల కోసం స్థల పరిశీలన చేశారు. గతంలో కంటే ఎక్కువ మంది భక్తులు స్నానమాచరించడానికి వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయడానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తోట శ్రీనివాస్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే సమగ్ర అభివృద్ధికి మార్గం

**డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురు స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశిష్ట మహిళా పురస్కారాలను ఘనంగా ప్రదానం చేశారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగారపు మల్లేశం ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక వాగేశ్వరి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళా సాధికారతే సమాజ సమగ్ర అభివృద్ధికి ప్రధాన మార్గమని అన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ నిర్మాణానికి కూడా కీలకమైన ఆధారస్తంభాలు అని ఆయన అన్నారు. తల్లి, ఉపాధ్యాయురాలు, నాయకురాలు వంటి అనేక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ మహిళలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన ప్రశంసించారు. మహిళల విద్యాభివృద్ధి మరియు ఆర్థిక స్వావలంబన పెరిగితే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, శాస్త్ర సాంకేతిక రంగాలు, పరిపాలన వంటి అనేక రంగాలలో ప్రతిభ కనబరుస్తూ ముందంజలో ఉన్నారని మహిళల ఆత్మవిశ్వాసం, పట్టుదల, సేవాభావం సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ కంకణాల రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధన్ గర్ వాడి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ తెలుగు పాలమాకుల శ్రీలత, నందిని కాన్వెంట్ హై స్కూల్ ఉపాధ్యాయులు బిట్ల సమత, బత్తిని లావణ్య మరియు సామాజిక కార్యకర్త రాజమణిలకు విశిష్ట మహిళా పురస్కారాలను శాలువా, మెడల్ మరియు సర్టిఫికేట్‌లతో ముఖ్య అతిథులు డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి , కంకణాల రామ్ రెడ్డి ఘనంగా ప్రదానం చేశారు. అనంతరం ముఖ్య అతిథి డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి , విశిష్ట అతిథి కంకణాల రామ్ రెడ్డిలను అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగారపు మల్లేశం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అల్లునూరులో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక..

### మానకొండూర్ ఎమ్మెల్యేకవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటిని సత్వరం పరిష్కరించాలన్నదే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్లునూరులో ఆదివారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యాచరణలో భాగంగా శ్రీ లక్ష్మీ ృ గణపతి ఆలయం వరకు గ్రావిటీ రోడ్ నిర్మాణ పనులకు, ఎర్రం లక్ష్మారెడ్డి ఇంటి వద్ద నుంచి వాగు వరకు నిర్మించబోయే డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. అల్లునూరు అభివృద్ధికి ఇప్పటికే అనేక పథకాల కింద నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ దృష్టికి రోడ్డు సమస్యను తీసుకు రాగా, వెంటనే మట్టి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. అల్లునూరులో జఠిలంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య కూడా త్వరలోనే తీరనున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ కాల్వ మల్లేశం, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, ఆలయ చైర్మన్ కంది అశోక్ రెడ్డి,పార్టీ నాయకులు కంది లక్ష్మీ ృనారాయణ రెడ్డి, ఎస్ శ్రీనివాస్, కుంబాల లింగయ్య, అనోహర్, పడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభతో క్రీడల్లో రాణించే పరిస్థితి లేదు

### ఖేలో ఇండియా మిషన్ ఏర్పాటు

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రతిభతో క్రీడల్లో రాగణించే పరిస్థితి లేకపోవడం బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిదర్శనమన్నారు. హెచ్ సీఏలో సెలెక్ట్ కావాలంటే పైరవీలు, డబ్బులు తీసుకొని సెలెక్ట్ చేసే సంస్కృతిని కొందరు తీసుకొచ్చారని, క్రీడాకారుల ప్రతిభను దెబ్బతీసే దుర్మార్గానికి చరమ గీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు.వాటన్నింటినీ ద్రుష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం రాబోయే దశాబ్ద కాలానికి 'ఖేలో ఇండియా మిషన్' ను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ మిషన్ ద్వారా క్రీడాకారుల్లోని సమగ్ర ప్రతిభాభివృద్ధికి మార్గం చూపడంతోపాటు కోచ్‌లు, సహాయక సిబ్బంది వ్యవస్థాగత అభివృద్ధికి క్రుషి చేస్తుందన్నారు. స్పోర్ట్స్ సైన్స్, టెక్నాలజీ సమీకరణతోపాటు క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోటీలు, లీగ్స్ పేరిట క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా శిక్షణ, పోటీల కోసం క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు ప్రారంభించిందన్నారు. బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల కోసం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 1 నుండి 7 వరకు "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్"పేరిట వారం రోజులపాటు ఆటల పోటీలు నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడా పోటీల్లో అర్హత సాధించి, విజేతలుగా నిలిచిన టీంలకు, క్రీడాకారులకు, జట్లకు ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలోని ఓ హోటల్ లో బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ కోలగని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గుజ్జ శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు హాజరయ్యారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన శైలిలో క్రీడలు ఒక భాగమన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే కాకుండా, మానసిక సమస్యలను దూరం చేస్తాయన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలు క్రమశిక్షణ, బృందస్ఫూర్తి,చెట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యూహరచన నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన అలవాటేలా చేస్తాయన్నారు. ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ క్రీడా పోటీలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అయిందన్నారు.




## రజనీ ఫెర్టిలిటీ సెంటర్ లో మహిళా దినోత్సవం

### 14 మందికి ఉచిత ఐవీఎఫ్ చికిత్స

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్లే,ప్రతి మహిళా శక్తి వెనుక పురుషుడి ప్రోత్సాహం తప్పనిసరి ఉంటుందని ప్రముఖ సినీ నటి,నృత్య కళాకారిణి నాగదుర్గ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్ రెనీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలోని రజనీ సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.లక్కీ డ్రా ద్వారా 14 మందికి ఉచిత ఐవిఎఫ్ చికిత్స ఎంపిక చేశారు..10 మంది దంపతులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి,వారికి లక్షల విలువైన ఆధునిక వైద్య సేవలను ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమ స్ఫూర్తితో పెద్దపల్లి రంజన్ మీనా దంపతులు మరో ముగ్గురు జంటలకు,అలాగే డా. బంగారి స్వామి స్వయంగా మరో జంటకు ఉచిత ఐవీఎఫ్ చికిత్సను ప్రకటించారు. సమాజానికి రుణపడి ఉన్నాం:ఆసుపత్రి చైర్మన్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం 14 మంది దంపతులకు ఉచితంగా ఐవీఎఫ్ చికిత్స పొందే అరుదైన అవకాశం లభించిందన్నారు.సమాజంలో తమవంతు పాత్రను పోషిస్తున్నట్లు తెలిపారు..సంతానలేమితో బాధపడుతున్న పేద దంపతుల కోసం నిర్వహించిన లక్కీ డ్రా ఒక వరం అన్నారుఅనంతరం ఆసుపత్రి డైరెక్టర్ డా. రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ మా అత్తగారి పేరిట ప్రతి ఏటా రూ. 20 లక్షల విలువైన సంతాన సాఫల్య ఉచిత సేవలు అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తోందన్నారు. సమాజం నుండి మేము పొందిన దానికి ప్రతిఫలంగా ఏడాదికి సుమారు రూ. 50 లక్షల పైగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.ముఖ్య అతిథి నాగదుర్గను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో గాయత్రి (పబ్లిక్ ప్రాసిక్యూటర్),శ్రీలత (మానుకొండూరు మహిళా సీఐ), కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, పెద్దపల్లి శ్రీలేఖ,మీనా రంజన్, శ్యామల (సామాజిక సేవకులు)డా. రవీందర్ రెడ్డి చారి, డా. నిఖిల్ లక్ష్మణ్, డా. లతీష్ రెడ్డి,నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్!! రావు,జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..



# కరీంనగర్ వార్త

## శ్రీ దుర్గా మెడికల్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలంలోని రామకృష్ణ కాలనీల పరిధిలో గ సుభాష్ నగర్ లో రాజీవ్ శ్రీ దుర్గా మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను సర్పంచ్ గుజ్జుల శ్వేతా ప్రణీత్



రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న మెడికల్ షాపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ ను మెడికల్ షాపు నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దావు శ్రీనివాస్ రెడ్డి, కొమ్మెర మల్లారెడ్డి, మెడికల్ షాప్ నిర్వాహకులు మాతంగి మహేష్, అశోక్, దొనపాటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## అన్నారంలో మహిళా దినోత్సవం వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండలంలో వివిధ గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మహిళలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.



మహిళా దినోత్సవ సందర్భంగా అన్నారం గ్రామంలో డెమొక్రటిక్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొట్ల స్వరూప, సి ఎ లకు సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఏ భాగ్యలక్ష్మి ృ, సంఘం కోఆర్డినేటర్ రొడ్డ సృజన, సంఘం సభ్యులు ఆరెల్లి అరుణ, కవిత, శారద, అరుణ, సంధ్య మహిళలు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులను సన్మానించిన ఎస్ఐ..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ఎస్సై సయ్యద్ అన్వర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ లను, హోమ్ గార్డులను సగౌరవంగా శాలువాలతో సత్కరించి, స్వీట్ బాక్స్ లను అందించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మహిళ పోలీసులు సమాజానికి ఎంతో అవసరమని ఎస్ఐ అన్వర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# సమయం ఆసన్నమైంది..

# హనుమాన్ జంక్షన్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి..

## కరీంనగర్ జిల్లాకే ఏకైక అపరఅయోధ్య..

## ఇల్లందకుంట రామాలయం..

## 8మంది మున్సిపల్ కౌన్సిలర్ల మొర..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత కరీంనగర్ కొత్త జిల్లాలో ఏకైక రాష్ట్రానికే అతిపెద్ద ఎండోమెంట్ దేవాలయంగా విరాజిల్లుతున్న అపరఅయోధ్యగా.. అపరభద్రాద్రిగా తెలంగాణ ప్రజల పాలిట కొంగుబంగారంగా కొలవబడుతున్న ఇల్లందకుంట శ్రీ సీతరామాచంద్రస్వామి దేవాలయానికి ముందు మూడు కిలోమీటర్ల దూరంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, ధర్మారం, రామన్నపల్లి వార్డుల పరిధిలో కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయం ముందు ఉన్న నాలుగు రహదారుల మధ్యలో హనుమాన్ టెంపుల్ ఆలయ కమిటీ చైర్మన్, నాటి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలి అహ్మద్ (జావిద్), వార్డు కౌన్సిలర్లు కూతాడి తిరుపతి, గుర్రం కావ్య, బత్తుల లక్ష్మయ్య, పోల్నేని అజయ్, పొలు దివ్య, పోల్నేని శిల్ప, కొలగాని రాజకుమారిలు కొద్ది రోజుల క్రితం కొత్తగా కొలువుదీరిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌లకు కొత్తపల్లిలో 70లక్షల మున్సిపల్ నిదులతో ఆధునాతనంగా నిర్మిస్తున్న హనుమాన్ జంక్షన్‌లో ఇల్లందకుంట రాములోరి దేవాలయం తూర్పువైపుగా ఆంజనేయస్వామి శంఖుచక్ర సహిత నామాలు, లేదా ఆంజనేయస్వామి గధను ఏర్పాటు చేయవల్సిందిగా వారు వినతిపత్రం సమర్పించారు. అందుకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్, కమీషనర్ అయాజ్‌లు సానుకూలంగా స్పందించారు. జంక్షన్ నిర్మాణంలో పనులు ఇంతకాలంగా చకచకజరుగుతూ వచ్చాయి. రాములోరి కళ్యాణం ఇక 18రోజులే సమయం ఉండడంతో త్వరితగతిన పనులు పూర్తి కావాలని మున్సిపల్ కౌన్సిలర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. గత వారం రోజులుగా హనుమాన్ జంక్షన్ నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయని, ఈ నెల 27న సీతరామచంద్రస్వామి కళ్యాణం ఉండడంతో తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాల నుండి సమీపాన ఉన్న మహారాష్ట్ర ప్రాంతం నుండి కళ్యాణ మహోత్సవం మొదలు, రథోత్సవం, నాకబలి, చక్రతీర్థం వరకు సుమారు మూడు నుండి నాలుగు లక్షల మంది 15రోజుల పాటు హనుమాన్ జంక్షన్ మీదుగా ప్రయాణిస్తుంటారు. జిల్లాలోనే ఏకైక అతిపెద్ద రాములోరి ఆలయం కావడంతో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్‌తో పాటు న్యాయమూర్తులు రాష్ట్రం నుండి ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఈ ఆలయానికి తరలివస్తుంటారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ చైర్మన్, కమీషనర్లు యుద్ద ప్రాతిపదికన 10రోజులలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రానికే ఆదర్శంగా హనుమాన్ జంక్షన్‌లో శంఖుచక్ర సహిత స్వామి వారి నామాలు వచ్చే విధంగా మున్సిపాలిటీ పెద్దలు సానుకూలంగా స్పందించాలని ఆలయ కమిటీ చైర్మన్ బొద్దుల రవీందర్ ఎనిమిది మున్సిపల్ కౌన్సిలర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఎండోమెంట్ శాఖ ఆధేశాల మేరకు ఇల్లందకుంట దేవస్థానం ఆలయకమిటీ పాలకవర్గం సీతరామచంద్రస్వామి కళ్యాణ ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. కొత్తపల్లి హనుమాన్ జంక్షన్‌లో నాలుగు రహదారులు కలిపే ప్రధాన కూడలిలో భక్తుల మనోభావాలను గౌరవించి మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తున్న ఈ జంక్షన్‌లో భక్తుల కోరిక మేరకు శంఖచక్రనామాలు ఏర్పాటు చేస్తే.. ఇలాంటి జంక్షన్ కరీంనగర్ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని జమ్మికుంట మున్సిపల్ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు తక్షణమే స్పందించి యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





## కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు..

### అభివృద్ధి పథకాలు.. ఓడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్బండ వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సంక్షేమ పథకాలు గడప గడపకు చేరుతున్నాయని, అందులో భాగంగానే గ్రామాలలో, పట్టణాలలో కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు అభివృద్ధి పథకాలని, ప్రజలు వేయినోళ్ల కొనియాడబడుతున్నారని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం పంచమి తిథి పర్వదినం కావడంతో నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందుకుంట మండలాల పరిధిలోని అనేక గ్రామాలలో నూతనంగా నిర్మించిన గృహాప్రవేశాలకు హజరుకాగా, మరికొన్ని చోట్ల రెండోవ విడుత ఇండ్ల పంపిణీ కార్యాక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా కనుకులగిద్ద, వావిలాల, సీతంపేట, బోగంపాడు గ్రామాలను సందర్శించగా, ప్రజలు అడుగడుగున మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ గడిచిన 10ఏళ్లలో పేదవర్గాల ప్రజలు ఇక జీవితంలో గూడుకట్టుకుంటామో లేదా..? అనే ఆందోళనలో కాలం గడిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక వారి సొంతింటి కలలను సాకారం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ప్రణవ్‌బాబు కొనియాడారు. గత ఎన్నికల్లో అప్పటి ప్రభుత్వ నాయకులు ఓట్లకోసం, సీట్లకోసం గొప్పలు చెప్పేవారే తప్ప.. నియోజకవర్గంలో ఒక ఇంటిని కూడా నిర్మించలేదని ప్రణవ్‌బాబు ఎద్దేవ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందిస్తు వస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని 107గ్రామపంచాయితీలను, రెండు మున్సిపాలిటీలలో ఉన్న అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించితీరుతామని ఎవరి మాయమాటలు నమ్మవద్దని ప్రణవ్‌బాబు ప్రజలకు భరోసా కల్పించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన మీ వెంట.. మీ నీడలో ఉంటానని ఇచ్చిన హామీ ప్రకారంగా మీ వెన్నంటి ఉన్నానని, మాట తప్పనని, మడమ తిప్పనని ప్రణవ్‌బాబు గ్రామాలలో ప్రజలకు హామీ ఇచ్చారు. అందరికి ఇండ్లు వస్తాయి.. జర ఎనుక ముందు.. మీకోసమే నా తపన.. మీ అభివృద్ధి కోసం నా జీవితం అంటూ ప్రణవ్‌బాబు ప్రజలను ఆనందోత్సవాలలో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పిసిసి ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గూడెపు సారంగపాణి, జిల్లల తిరుపతిరెడ్డి, పుల్లూరి సదానందం, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుని కుటుంనానికి ఎమ్మెల్సీ పరామర్శ......

**వీణ వంక,ప్రభాత వార్త:**

వీణ వంక మండలం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మండల యువానాకుని తాత నర్సింగ పూర్ గ్రామానికి చెందిన లింగా రెడ్డి రెండు రోజుల క్రితం మరణించగా ,తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న ఎమ్మెల్సీ బలమురి వెంకట్ ఆది వారం నర్సింగ పూర్ గ్రామానికి చేరుకొని అనిల్ రెడ్డితో మృతుని కుటుంబ సభ్యుల ను పరామర్శించి,మృతి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# హుజూరాబాద్ వార్త



## హుజురాబాద్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సస్పెండ్.. ఉత్తర్వులు జారీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

హుజురాబాద్ పట్టణంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న చందనపై వచ్చిన ఆరోపణలపై ఇక్కడ చాలా కాలంగా జరుగుతున్న ఆవినీతి అక్రమాలపై, అధికారుల గైర్హాజర్‌పై పట్టణ కార్మికులు లేబర్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో గత కొద్ది రోజులుగా సమగ్ర న్యాయ విచారణ జరిపిన వరంగల్ లేబర్ కమీషనర్ కార్యాలయం అధికారులు నివేదిక సమర్పించడంతో శనివారం రాత్రి వరంగల్ జాయింట్ లేబర్ కమీషనర్ చందనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. కార్మిక శాఖలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చందన కార్మికుల ఫైళ్లను పై అ ది. కా ం ల క ం పంపకపోవడం, ప్రతిపనికి ఒక రేటు నిర్ణయించడం, కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడంతో విసిగా వేసారిపోయిన కార్మికులు పై అధికారులకు ఫిర్యాదు చేసారు. కార్యాలయానికి చందన సక్రమంగా రాకపోవడం, విదులకు గైర్హాజర్ కావడం, రాకపోయిన రిజిస్టర్‌లో సంతకాలు చేయకపోవడం, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలకు సంబందించిన క్లైమ్ ఫైళ్లను పెండింగ్‌లో ఉంచడం, ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై కార్మికుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడడం ప్రభుత్వ కంప్యూటర్‌ల డేటాను అనాధికారిక వ్యక్తులకు ఆక్సెస్ ఇవ్వడంలాంటి అక్రమాలపై వరంగల్, కరీంనగర్ లేబర్ కమీషనర్ అధికారులు విచారణ జరిపారు. వారి నివేదిక అధారంగా ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. అధికారినిపై చర్యలు తీసుకోవడం భవన కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం ధర్నా

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

పెరిగిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మళ్లీ గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు, కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలు ధరలు పెంచి బిజెపి ప్రభుత్వం ప్రజలపై పెను భారం పడుతుందన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, అలాగే నిత్యవసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలపై భారం మోపి కొద్ది మంది పెట్టుబడిదారులకు మాత్రం లక్షల కోట్ల రూపాయల రాయితీలు కల్పిస్తుందని, దేశభక్తి పేరుతో ప్రజలపై ధరలు పెంచి భారాలు మోపడమేనా దేశభక్తి నా అని అన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోయి ఆర్థిక అసమానతలు అధికమవుతున్నాయని, ఒకపక్క కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడం, మరోపక్క రైతాంగానికి పెరిగిన ధరలకనుమునంగా ఆదాయం సమకూరకపోవడం, పేద, మధ్య తరగతి కుటుంబాలకు చాలీచాలని ఆర్థిక ఆదాయంతో బతకలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు కదిరే రమేష్, కొంకట చంద్రయ్య, రాచపల్లి శంకర్, ప్రతాప శ్రీనివాస్, రాచపల్లి లింగయ్య, కొంకట మహేష్, అందేసి రవి పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధే సమాజ పురోగతి

**-ఎమ్మెల్యే విజయరమణరావు**

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:




మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



మహిళల అభివృద్ధి,సాధికారతే సమాజ పురోగతికి బాటలు వేస్తాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.నేటి సమాజంలో మహిళలు విద్య,ఉపాధి, రాజకీయాలు, క్రీడలు, వైద్యరంగం వంటి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం నిర్వహించిన హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, ఇటువంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్,7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, కౌన్సిలర్లు, ఉట్ల రమ వరప్రసాద్,మహిళా సంఘాల సభ్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు అవసరం

గోదావరిఖని సదస్సులో సీనియర్ న్యాయవాది సిహెచ్. శైలజ పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:





అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని శ్రామిక భవన్ ప్రాంగణంలో ఐద్వా, సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయూ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ. మహేశ్వరి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ న్యాయవాది, ఐలు రాష్ట్ర మహిళా కన్వీనర్ సిహెచ్. శైలజ మాట్లాడుతూ మహిళలు తాము సాధించుకున్న హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పాలకులు మహిళా దినోత్సవాన్ని కేకులు కట్ చేస్తూ, స్వీట్లు పంచుతూ ఒక వేడుకలా మారుస్తున్నారని, కానీ దీని వెనుక ఉన్న గొప్ప పోరాట స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పని ప్రదేశాల్లో సమాన వేతనం, కనీస భద్రత మరియు మౌలిక సదుపాయాల కోసం చేసిన పోరాటాల ఫలితమే ఈ దినోత్సవమని గుర్తు చేశారు. ఆధునిక సమాజంలో మహిళలకు మహిళలే శత్రువులనే విధంగా సీరియళ్లలో చిత్రీకరిస్తూ వారి గౌరవాన్ని కించపరుస్తున్నారని విమర్శించారు. సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఝాన్సీ లక్ష్మీ బాయి వంటి వీరవనితల త్యాగాల వల్లనే నేడు మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారని, అంతరిక్ష పరిశోధనల నుండి ఖిలాఫరేషన్ సింధూర్‌ఖి వరకు ప్రతి చోటా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. మహేశ్వరి, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఏ. జ్యోతి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ.. దేశంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే, కేంద్రంలోని కొందరు నాయకులు మాత్రం మహిళలను వంటింటికే పరిమితం చేయాలని చూడటం దుర్మార్గమని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు ప్రధాన కారణమైన మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలను ప్రభుత్వం కఠినంగా కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి , డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు అనూష, సృజన, మణెమ్మ తదితరులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయ మహిళలకు ఘన సన్మానం

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయ మహిళలను ఘనంగా సన్మానించారు. సుల్తానాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా వ్యాయామ ఉపాధ్యాయ మహిళలకు శాలువాలు కప్పి సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో వ్యాయామ ఉపాధ్యాయ మహిళలు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించడంలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, మహిళా దినోత్సవం మహిళల సాధనలను గుర్తుచేసుకునే ప్రత్యేకమైన రోజు అని అన్నారు.మహిళలు మరింత ధైర్యంగా ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ డా., పీఎం షేక్, డి వై ఎస్ ఓ అక్కపాక సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మల్లన్నకు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మున్సిపల్ చైర్మన్‌ను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నూగిల్ల మల్లన్నను స్థానిక బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని బ్రాహ్మణ సంఘం భవనానికి ఆహ్వానించిన సభ్యులు, చైర్మన్ మల్లన్నను శాలువాతో సత్కరించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం నాయకులు చైర్మన్ ముందు తమ సమస్యలను వివరించారు. సంఘం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం, భవనానికి ఇంటి నెంబర్ కేటాయించాలని కోరారు. స్పందించిన మల్లన్న, ఎమ్మెల్యే విజ్ఞన్న దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకట కిషన్ రావు, ప్రభాకర్ రావు, కోశాధికారి నరసింహారావు, వెంకటేశ్వర శర్మ, లక్ష్మణరావు, లక్ష్మణమూర్తి, ఈశ్వర ప్రసాద్, పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ బాధ్యతల స్వీకరణ

**-నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు**

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



బాధ్యతలు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ

సుల్తానాబాద్ మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ ఆదివారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే విజయరమణారావును మున్సిపల్ కమిషనర్, వేదపండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పదవి బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం నూతన పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తే మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ బిరుదు రాధాకృష్ణకు,పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు,శ్రీగిరి శ్రీనివాస్, ఐల రమేష్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని 13 గ్రామ పంచాయతీ లలో నూతనముగా ఎన్నుకోబడిన 130 మంది వార్డు మెంబర్లకి ఈ నెల 9 నుండి 13 వరకు ఐదు రోజుల శిక్షణ ఉంటుందని ఎంపీడీవో పద్మజ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కలదు.అందరూ 100!! హాజరు కాగలరని కోరనైనది.మధ్యాహ్నం భోజన వసతి కలదు.శిక్షణకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్ ఇవ్వాలని సూచించారు.

## విజ్ఞాన విహారయాత్రకు విద్యార్థులు



చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులువిజ్ఞాన విహారయాత్ర వెళ్లారు ఈ మేరకు ఆదివారం బాసరకు వెళ్లారు విద్యార్థులకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును విద్యార్థులకు చూపించారు అలాగే జల విద్యుత్ శక్తి కేంద్రాన్ని సందర్శించారు. అలీ సాగర్ లేక్ పార్కును సందర్శించి విద్యార్థుల తోబోటింగ్ చేయించారు ఈసందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కావడంతో బోటింగ్ లో ప్రయాణం చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు ఇద్దరు మహిళా ఉపాధ్యాయులకు గట్టు శ్రీవాణి సుంకే ఉమాదేవి ఒక ప్రైవేటు ఉపాధ్యాయుని సాహితీకి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు పసునూరి శ్రీధర్ సముద్రాల అంజయ్య సిఆర్పిఎస్ సురేందర్ జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాల మహానాడు నాయకులు



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన చిలక ప్రదీప్ కుమార్ ఈనెల 6 న చాకుంటా ఎక్స్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతి చెందిన యువకుని కుటుంబ సభ్యులను మాల మహానాడు నాయకులు ఆదివారం పరామర్శించారు మృతుడు. ప్రదీప్ కుమార్చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జిల్లాఅధ్యక్షుడు కాడ శంకర్, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కునమల్ల చంద్రయ్య, ఏలుగు ఎల్లయ్య, సంబోజి రాజేష్, కట్టెకోల లక్ష్మణ్ , రాజు మేకల శీను తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

చొప్పదండి ప్రభాతవార్త:



మహిళలు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో ఎదిగి సమాజంలో నిలదొక్కుకోవాలని డాక్టర్ లత విశ్వజన్ అన్నారు ఈ మేరకు అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడారు మహిళలు విద్యారంగంలో రాణిస్తే సమాజంలో గుర్తింపు లభించడంతోపాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి తమ సేవలను అందించాలని సూచించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు ప్రిన్సిపల్ తంబడి శ్రీమతి డాక్టర్ లత విశ్వజన్ ను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో అక్షయ పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుకరాజు ప్రిన్సిపాల్ శ్రీమతి హుజురాబాద్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అక్షయ్ సిద్ధెంకి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సత్యం కు వినతి..



.. రామడుగు, ప్రభాతవార్త :

రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు కొత్తపల్లి నుండి వయా రుద్రారం రంగసాయిపల్లె దత్తోజిపేట లక్ష్మీపూర్ గ్రామాల నుండి గుండి గ్రామం వరకు తారు రోడ్డు వేయాలని,దీంతోపాటు ఆర్టీసీ బస్సును రెగ్యులర్ గా నడిపించాలని డిసిసి అధ్యక్షులుచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యందృష్టికి పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. వెంటనే ఎమ్మెల్యే సత్యం పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్,ఆర్టీసీ రెండవ డిపో మేనేజర్ లకు ఫోన్ వెంటనే పనులు ప్రారంభించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపూర్ రుద్రారం రంగసాయిపల్లి దత్తాజిపేట రుద్రారం సర్పంచులు ద్యావ అనంతరెడ్డి,గుడ్ల శేఖర్, బీమా యశోద ఈశ్వర్, గంట్లరవీందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఒంటరి మురళీకృష్ణారెడ్డి, కట్ల వెంకటేశ్,బండారి పర్శారములు, పిట్టల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను సేకరణ మహిళలతోనే సాధ్యం..



రామడుగు ప్రభాతవార్త :

ప్రతి ఇంటిలో తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి తరలించడం మహిళలతోనే సాధ్యమని షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ అన్నారు.రామడుగు మండలంషానగర్ గ్రామంలో ఆదివారం మహిళా దినోత్సవం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ప్రతి ఒక్క మహిళ గ్రామ అభివృద్ధి పరిశుభ్రత భాగస్వాములు కావాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని కోరారు.గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసే విధానాలు అధికారులు సిబ్బంది పాలకవర్గ సభ్యులతో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం చెత్తను కాంపోస్టేరుగా మార్చే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్ ఉపసర్పంచ్ చిరుత అంజయ్య కార్యదర్శి పోన్నం మధుసూదన్ వార్డు సభ్యులు పర్లపెల్లి సురేష్ పర్లపల్లి పుష్పలత శంకర్ మీనుకుల తిరుపతి వరాల రమేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని కాట్నపల్లి గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల కొమురయ్య, ఉపాధ్యక్షులు గుర్రాల సత్యనారాయణ రెడ్డి, గన్ను దేవేందర్ రెడ్డి, రామగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గన్ను లింగారెడ్డి, కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, కోశాధికారి గర్రెపెల్లి సంజీవ్, సహాయ కార్యదర్శులు బండారి శంకర్,తౌటు మల్లేశం, కట్ల సంపత్, సంయుక్త కార్యదర్శులు తౌటు లచ్చయ్య, దుర్గం గంగాధర్, గుండ రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటీసి లు గ్యాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## నాణ్యమైన విద్యా ప్రమాణాలకు నిదర్శనం సిద్ధార్థ విద్యాసంస్థలు



చొప్పదండి ప్రభాతవార్త,

నాణ్యమైన విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా సిద్ధార్థ విద్యాసంస్థలు నిలుస్తున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు నాణ్యమైన ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన విద్యాసంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయని ఆ కొన్నింటిలో సిద్ధార్థ విద్యాసంస్థలకు చోటు ఉందని అన్నారు 30 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందించడం ఎంతో కష్టమైనప్పటికీ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం అర్షనీయమని అన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరీక్ష ఫ్యాడులను పంపిణీ చేశారు ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ బిసి మహిళ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి సరూప శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు పదిలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినీలను కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బూర్ల చిత్రలేఖ పలువురు నాయకులు పాల్గొన్నారు

## మహిళా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సుంకే

రామడుగు ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రామడుగు మండలం లోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహిళా పారిశుద్ధ కార్మికులను, ఆశ అంగన్వాడి మహిళా వార్డు సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా సుంకే రవిశంకర్ మాట్లాడుతూ మహిళలు లేనిది మనుగడ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలలను సహకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఇందిరమ్మఇళ్ళు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ శాసనసభ్యులుఆది శ్రీనివాస్ హాజరయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో పేదలకు సొంతింటి కల సహకారం అవుతుందని ఆర్థిక స్తోమత లేక సొంత గృహం నిర్మించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల ద్వారా సహకారం చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు ఆదివారం రోజున మర్రిపెల్లి గ్రామంలో మదేల్లి భూదవ్వ వెంకటేశం గార్ల నూతన గృహప్రవేశంలో లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు నిరుపేదల సంక్షేమం లక్ష్యంగా 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టామని అభివృద్ధి సంక్షేమం మాలక్ష్యం అని అన్నారు అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు గృహం మంజూరు చేసి గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇందులో భాగంగా స్థానికులు సర్పంచ్ ప్రణీత్ లాస్య మరియు ఏఎంసి డైరెక్టర్ పర్శరాములు బత్తిని ఎల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి సురేష్ చింతలకోట రవి వట్టిమల్ల శ్రీనివాస్ వేల్పుల రాజు మహిళ గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ గంగా మరియు మారం రాజేశం చింతలకోట రాజు గాలి సాయి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి విచ్చేసినటువంటి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో పేదలకు సొంతింటి కల సహకారం అవుతుందని ఆర్థిక స్తోమత లేక సొంత గృహం నిర్మించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల ద్వారా 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు చేపట్టామని అభివృద్ధి సంక్షేమమే మన ప్రభుత్వం యొక్క సంకల్పమని పేర్కొన్నారు అనంతరం హనుమాజీపేట గ్రామంలో ఈరి రాజేశ్వరి, మల్లయ్య లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు ప్రజా ప్రతినిధులకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలోవేములవాడ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మరియు సోయినేని కర్ణాకర్ సర్పంచ్ జంకె మధు ఉప సర్పంచ్ శంకరయ్య గ్రామ పంచాయతీ పాలకవర్గం మాజీ ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ స్రవంతి !!హరినందన్ రెడ్డీ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు గంప ఎల్లయ్య గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్మీ అధికారి రాజుకు ఉగాది పురస్కారం

**చందుర్తి ప్రభాతవార్త:**



ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాదకుడు, ఆర్మీ అధికారి డా. పెరుక రాజు సాహిత్యంలో చేస్తున్న అవిరళ కృషికి గాను ప్రతిష్ఠాత్మకమైన ఉగాది పురస్కారం అందుకున్నారు,తెలుగు తో పాటు సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన కలంతో అన్ని భారతీయ భాషల్లో ఆయన చేస్తున్న అసాధారణ సాహిత్య సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. త్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో జరిగిన కళా సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమంలో ఆదివారం ఉగాది సాహితీ పురస్కారాన్ని ప్రధానం చేశారు. సుప్రీం కోర్టు జడ్జ్ డాక్టర్ రాజశేఖర్, భారత కళాక్షేత్రం బూర్గుల మధుసూదన్,పెరుక స్నేహిత్, డాక్టర్ రంజిత్, హరి, సినీ, విద్యా,సాహితీ ప్రముఖుల నేతృత్వంలో ఈ పురస్కార ప్రదానోత్సవం చేశారు,ఈ కార్యక్రమానికి యువత, విద్యార్థులు, సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.భరతమాత గర్వించే చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన డా. పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖ - భారత ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు.జాతీయ కవిగా, రచయితగా, అనువాదకుడిగా డా. పెరుక రాజు అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందుతున్నారు,రాజు రచనల్లో వేప పూతల ఒగరు దనం, మావి పిందెల పులుపు దనం, చెరకు ముక్కల తియ్య దనం వుంటుంది. అవి చదివిన పాటకుల మనుగడ యే మకరంద మయం.సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డా. రాజు ముందున్నారు. పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో రాజు మై గిఫ్ట్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు.ప్రోత్సహించడమే నిజమైన బహుమతి" అన్నది ఆయన జీవన తత్వం. డా. పెరుక రాజు స్వర్ణ కంకణం నంది పురస్కారం తో పాటు ఈ సంవత్సరంలో సంక్రాంతి విశిష్ట కవి రత్న , డా. ఏ పి జే అబ్దుల్ కలాం. విశ్వ సాహితీ కళా వేదిక అంతర్జాతీయ మాతృభాష విశిష్ట సాహితీ పురస్కారం అందుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మక గౌరవాలను పొంది, జాతీయ స్థాయిలో ప్రముఖ సాహిత్య స్వరంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.ఆయనకు లభించిన ఈ ఉగాది పురస్కారాన్ని కిసాన్ ల కు అంకితం చేశారు.డా. రాజు సాహిత్య ప్రతిభకే కాకుండా, ఆయనలోని జాతీయ విలువలు, సామాజిక బాధ్యత, సాంస్కృతిక ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ఉగాది పురస్కారాన్ని అందుకున్న పేరుక రాజును నర్సింగాపూర్ సర్పంచి మరాటి మల్లిక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంంటి రామస్వామి మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ లు అభినందించారు.

# మహిళా పోలీసులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారు

**వేములవాడ రూరల్ : ప్రభాతవార్త:**



వేములవాడ రూరల్ మండలం లోని పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్ రాజం మహిళా పోలీస్ సిబ్బంది రేణుకను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రాజ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉంటుందని వారు ఏ రంగంలోనైనా గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు మహిళా అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు పురుషుల కంటే మహిళల్లో నిబద్ధత ఎక్కువగా ఉంటుందని పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు సమర్థవంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ విధులు కోర్టు డ్యూటీ ఆఫీసర్ రైటర్ పెట్రోలింగ్ బ్లుకోట్ సైబర్ వారియర్స్ పాఠశాలలో మరియు కళాశాలలో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమాలను మహిళా పోలీస్ అధికారులు సమర్ధవం తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గృహ హింస వైవాహిక వివాదాలు వంటి కేసులలో బాధిత మహిళలకు కౌన్సిలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్రాజం ఏఎస్ఐ అబ్దుల్ మజీద్ పోలీస్ సిబ్బంది రాజశేఖర్ ఆరిప్ తదితరులు పాల్గొన్నారు

వేములవాడ వార్త

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, తర్రే లింగం, ఎర్రం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో చందుర్తి ప్రీమియర్ లీగ్ (సిపిఎల్ 5) క్రికెట్ టోర్నమెంట్ ను ప్రజా ప్రతినిధులు,నాయకులు ఆదివారం ప్రారంభించారు. మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, సర్పంచులు భూక్య మోహన్ ,మోకనపల్లి దేవరాజ్ ,షహనాజ్ సమీర్,నరాగుల వాణి గంగస్వామి, దూది మనిషా శ్రీనివాసరెడ్డి లు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, గ్రామీణ క్రీడలపై దృష్టి సారించాలని క్రీడాకారులకు సూచించారు.... ప్రభుత్వం మినీ స్టేడియం నిర్మించుటకు నిధులు కేటాయించి మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలని, కోరారు.. క్రీడాకారులకు చందుర్తి కి చెందిన లింగాల మల్లయ్య క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మామిడిపల్లి, కొలనూర్, భూక్యరెడ్డి తండా, నిజామాబాద్, పల్లిమక్త, కనగర్తి, సుద్దాల, మంగళ్లపల్లి గ్రామాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లను, పారిశుద్ధ్య కార్మికులను, మహిళ సంఘం వీవో అధ్యక్షులను శాలువతో సత్కరించి, స్వీట్లను పంపిణీ చేశారు. ఇక్కడ సర్పంచ్లు పన్నాల లకార్మెడ్డి, జలగం అరవిందరావు, నరేష్నాయక్, సింగం శ్రీహరి, జిన్న అనుషా, కుంటెల్లి నాగరాజు, అవురం మానస, స్వామిదాసు, ఉపసర్పంచ్లు లంబ రాజుయాదవ్, కాసర్ల పవిత్ర, బిట్ల బాబు, మురళి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## చర్చిలకు రూ. 1.95 కోట్లు మంజూరు పట్ల హర్షం

**టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్**

**మంథని రూరల్ ప్రభాతవార్త ;**



మంథని డివిజన్ లోని చర్చిల నిర్మాణానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రూ. 1.95 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గ కేంద్రంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరయ్యాయని, మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీ సీయోను చర్చి అదనపు గదుల కోసం రూ. 20 లక్షలు, ముత్యాలమ్మ వాడలోని హెబ్రోన్ చర్చ్ నిర్మాణానికి రూ. 20 లక్షలు, బేతేలు గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చి నిర్మాణానికి రూ. 20 లక్షలు, సూరయ్యపల్లిలోని రోమన్ క్యాథలిక్ చర్చి వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ. 20 లక్షలు, మంథని మండలంలోని అడవి సోమనపల్లి సీయోను చర్చి అదనపు గదులు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, మల్లారం కావనేంట్ చర్చ్ అదనపు గదులకు రూ. 10 లక్షలు, దుబ్బపల్లి గ్రామంలోని సత్య శక్తి సువార్త మినిస్ట్రీస్ చర్చి నిర్మాణానికి రూ. 10 లక్షలు, ముత్తారం మండల కేంద్రంలోని కల్వరి క్రీస్తు ప్రార్థన మందిరం కోసం రూ. 10 లక్షలు, ఖమ్మంపల్లి లోని జీసస్ పవర్ మినిస్ట్రీస్ చర్చ్ నిర్మాణానికి రూ. 10 లక్షలు, రామగిరి మండలం రత్నాపూర్ బేగంపేట ఎక్స్ రోడ్ లో చర్చి నిర్మాణానికి రూ. 10 లక్షలు, కమాన్ పూర్ మండల కేంద్రంలోని శాలిము గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చి కమ్యూనిటీ హాల్ కోసం రూ.5 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, మొత్తం మంథని డివిజన్ లో రూ. 1.95 కోట్లు క్రిస్టియన్ మైనారిటి సంక్షేమ శాఖ ద్వారా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు నిధులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా స్వయం సమృద్ధికి కృషి చేయాలి :ఎంపీడీవో సురేష్

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**ముత్తారం, ప్రభాతవార్త:**

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీడీవో సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ముత్తారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పారిశుద్ధం, ఆరోగ్యం, విద్యా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్రావు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకమని, ముఖ్యంగా ప్లాస్టిక్ రహిత గ్రామంగా



తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరిస్తూ, మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ స్వప్న మాట్లాడుతూ మహిళలు పారిశ్రామి కవేత్తలుగా ఎదిగేందుకు ఉన్న అవకాశాలను ఉపయోగించు కోవా లని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రజిత, కార్యదర్శి నరేష్, వివిధ విభాగాల సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తపన పడేవారు ఉంటేనే సమాజం ముందుకు సాగుద్ది

**ఆలోచింపజేసే సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలే**

**మహనీయుల చరిత్ర చెబుతుంటే దోషులుగా కన్పిస్తున్నం**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**రామగిరి ప్రభాతవార్త:**

దేశంలో తపన పడేవాళ్లు..ఆలోచన చేసేవాళ్లు ఉండటం మూలంగానే సమాజం ముందుకుసాగుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం కమాన్‌పూర్ మండలం జూలపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో విశ్వజన కళామండలి, దీపం గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంచి విషయాలు చెప్పే, వక్తల మాటలతో ఆలోచింపజేసే సమావేశాలకు ఎక్కువ మంది రారని, ఇలాంటి సమావేశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రభుత్వాలు, దేశం ప్రజల కోసం పని చేయాలంటే మనలో ముందు మార్పు రావాలన్నారు. ఇప్పటి వరకు రాజ్యాంగం అంటే తెలియదని, రాజ్యాంగం మనకోసమే రాశారనే విషయాన్ని గుర్తించకపోవడం విడ్డూరమన్నారు. రాజ్యాంగం తెలియజేయాలనే తపన డా.జి మష్టార్ జీ కి ఉందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రజా జీవితంలో తనలాంటి వాళ్ల అన్నింటికి ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని ఆయన తెలిపారు.



మహిళలను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్టా మధూకర్

ఈనాటి పరిస్థితుల నేపథ్యంలో మాష్టార్‌జీ మంథని నియోజకవర్గంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఇక్కడ రాజ్యాంగం, మహనీయులు అంటే తెలియదని, చరిత్ర చెప్పాలని చూస్తున్న తాము దోషులుగా కనబడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సామాజికవర్గం నుంచి నియోజకవర్గంలో 78ఏండ్ల తర్వాత మహనీయులను పరిచయం చేస్తూ ముందుకు వెళ్తుంటే అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన వాపోయారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానం చేసి మహిళా మణులకు మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ శంకర్, బొమ్మగాని అనిల్ గౌడ్, శ్రీనివాస్, తగరం శంకర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం మహిళ

**-డిఎం శ్రావణ్ కుమార్**

**మంథని ప్రభాతవార్త:**

సృష్టికి మూలం మహిళ అని మహిళ లేనిదే ప్రపంచంలో ఏదీ లేదని మంథని ఆర్టీసీ డిఎం శ్రావణ్ కుమార్ అన్నారు.ఆదివారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంథని డిపో ఆవరణలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఈ సృష్టిలో మహిళలదే ప్రధాన పాత్ర అని అన్నారు. మంథని డిపోలో మహిళా ఉద్యోగులు చాలా చక్కగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం మంథని డిపోలో అత్యధిక



ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను, ప్రతిరోజు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్యాసింజర్ల ను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజిల్, డిప్యూటీ సూపరిండెంట్ సుజాత, మెకానికల్ సూపరిండెంట్ ఇక్బాల్ సెక్యూరిటీ కానిస్టేబుల్ రాకేష్, సెక్యూరిటీ మహిళ కానిస్టేబుల్ రమాదేవి, మహిళా కండక్టర్లు సుమలత, మంజుల, కోమల, సరిత, సౌజన్య , కేకే రెడ్డి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు

**ముత్తారం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు**

**ముత్తారం, ప్రభాతవార్త:**



మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని ముత్తారం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మహిళా అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ రవీందర్, ల్యాబ్ టెక్నీషియన్ సయ్యద్ రహమాన్, మహిళా అధికారులు లలిత రెడ్డి, రమాదేవి, స్టాఫ్ నర్స్ నరసమ్మ, మహిళా ఆరోగ్య కార్యకర్తలు స్రవంతి, స్వప్న, సంధ్య తదితరులున్నారు.

## మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండల అభివృద్ధికి, మైనారిటీల సంక్షేమానికి భారీగా నిధులు మంజూరు చేయించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి మండల సర్పంచులు క్షీరాభిషేకం చేశారు. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ.. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద 1.10 కోట్ల రూపాయలు మంజూరు చేయించి పల్లెల ప్రగతికి మంత్రి పెద్దపీట వేశారని కొనియాడారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ నిధులు మండల రూపురేఖలను మారుస్తాయని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా మాట్లాడుతూ.. మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా 70 లక్షల రూపాయల నిధులు కేటాయించినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, సర్పంచులు పేగుడ తిరుమల కుమార్, చొప్పరి సంపత్, రాపల్లి రాజయ్య, కొట్టే అన్నపూర్ణ ఉపేందర్, మెశీగాని సమత తిరుపతి, గడ్డం రాజేశం పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు కోల విజయ్, జక్కుల రమేష్, దాసరి చంద్రమోళి, వార్డు సభ్యుడు కుక్కల చంద్రమోళి, మాజీ సర్పంచులు రాపల్లి రామన్న, తాటిపాముల వకుళారాణి శంకర్, అల్లం సంపత్, కెవి చారి, చిందం సదానందం, నూనేటి కృష్ణ, రాజ్ మహమ్మద్, హుస్సేన్, అబ్బాస్, అజిత్, లక్కం రాజు, అనుము ప్రశాంత్, గుడి రాకేష్, కుక్కల లక్ష్మణ్, మేదరి నవీన్ తదితరులున్నారు.

## దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు గడువు పెంపు

**ఈ నెల 10 వరకు అవకాశం**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు గడువును పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 10వ తేదీలోపు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19, 2026న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. విద్యార్థుల సౌకర్యార్థం గోదావరిఖని, పెద్దపల్లి బస్టాండ్‌ల నుండి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు ధర్మపురి ఎం ఎల్ ఏ రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి తిరుపతి ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేశారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కుల అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వడ్డెర కుల అభ్యున్నతి కోసం వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని ప్రస్తావించారు.జూడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అనేక బహిరంగ సభల్లో వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చుతామని ప్రకటించారన్నారు.కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయిస్తామని పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి 27 నెలలు గడిచినా వడ్డెర్ల అభ్యున్నతిపై స్పష్టమైన చర్యలు కనిపించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని, అలాగే వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు



అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర్లందరిని సమీకరించి అసెంబ్లీ ముట్టడి చేపడతామని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓల్లెపు శంకర్ రాజు, ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు మాగేని మహేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోదాసు నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బోదాసు జలంధర్, కార్యదర్శి ఇరుగడిండ్ల వేణు, ప్రచార కార్యదర్శి కోమిరే రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రం తిరుమలేష్, వేముల లింబాద్రి, జిల్లా నాయకులు విడగొట్టు గంగయ్య, విడగొట్టు సురేందర్, విడగొట్టు కుమార్, ధర్మపురి మండల అధ్యక్షులు తపల్లా శంకర్, మండల యువ నాయకులు బత్తిని రవి, పిట్ల కుమార్, తపాలా శేఖర్, అలకుంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో జల్ మహోత్సవం

– మహిళా దినోత్సవంతో నీటి సంరక్షణకు సందేశం

–సర్పంచ్ కొడిపెల్లి కొమురమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం

– నీటిని వృథా చేయొద్దని మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి

ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో ఆదివారం జల్ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొడిపెల్లి కొమురమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం మహిళా సాధికారతతో పాటు నీటి సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించే విధంగా సాగింది.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. నీటిని అవసరానికి మాత్రమే వినియోగిస్తూ వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా సమస్యాత్మకమైన వాడల్లో ప్రతి ఇంటికి నీరు సక్రమంగా అందేలా గ్రామ సర్పంచ్, గ్రామ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన



సూచించారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల పాత్రను కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గ్రామాభివృద్ధి, కుటుంబ ఆరోగ్యం, నీటి సంరక్షణ వంటి అంశాల్లో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోడిసెలపెట్ గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్, మిషన్ భగీరథ ఇంజనీర్ మురళీ, కొంగల రాంరెడ్డి, గూడ రాంరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, పంజా సాయి, గర్శకుర్తి దిలీప్, గోపు రాకేష్, మొగిలి శేఖర్, చిలువేరి వెంకటేష్, బద్దపురి హరీష్, నాగభూషణం, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జల్ మహోత్సవం ద్వారా గ్రామాల్లో నీటి విలువను గుర్తు చేస్తూ, భవిష్యత్తు తరాలకు నీటి వనరులను సంరక్షి ంచాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం ప్రతిపాదించింది. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో సానుకూల అవగాహనను పెంచిందని స్థానికులు పేర్కొన్నారు.

# రాజారాంపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలను కోటిశ్వరులను చేయాలనేది ముఖ్యమంత్రి లక్యం

మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న మంత్రి

ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మహిళలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తొలి సంతకం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంపై తొలి సంతకం చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సంఘటితంగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. రాజారాం పల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి సహకరిస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గ్రామంలో మటన్ ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు మరిన్ని



మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న మంత్రి

పథకాలను తీసుకురావడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలోని మహిళా సంఘాలకు సభ్యులకు స్వయం ఉపాధి కోసం అవకాశాలు కల్పించాలని గ్రామ సర్పంచి సంగ రమేష్ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ బి ఎస్ లత మేడం, రెవెన్యూ మరియు డి ఆర్ డి ఓ రఘువరన్, మరియు కార్యకర్తలు సర్పంచులు కార్యక్రమాలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మండలంలోని చిలువకోడూరులో గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వం లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవిరాజ్, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ధర్మపురి వార్త

# బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బాధిత కుటుంబాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పరామర్శించి వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మండలంలోని మద్దులపల్లె గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సురకంటి సత్తి రెడ్డి తల్లిదండ్రులు సురకంటి చుక్కారెడ్డి, శంకరవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించి గా వారి కుటుంబ సభ్యులను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూర రాములు గౌడ్, మద్దులపల్లి గ్రామ సర్పంచ్ బలరాంరెడ్డి, నాయకులు ఒరుగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఆకుల విష్ణు, బండారి బీ రయ్య, పెంటల తిరుపతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామపంచాయతీలో,కార్యాలయాల్లో, చర్చిలలో ఆదివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ బిలీవర్స్ అసెంబ్లీ పెగడపల్లిలో మహిళలచే కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ నియంత్రిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారి పక్కన గత కొద్ది రోజుల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రిక ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని వాహనదారులు, స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఈ నియంత్రిక కారణంగా రాత్రి వేళల్లో సంచరించే భారీ వాహనాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు చెబుతున్నారు.ప్రత్యేకంగా రాత్రి సమయంలో లోడుతో వెళ్లే లారీలు, పెద్ద వాహనాలు విద్యుత్ తీగలకు తగిలి తెగిపోవడంతో రాత్రుల్లు పలుమార్లు విద్యుత్ అంతరాయం కలగటంతో పెద్ద ప్రమాదాలు తప్పింది. ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వ్యాపారులు, స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రహదారికి పక్కన ఉన్న విద్యుత్ నియంత్రికను సురక్షి తమైన ప్రదేశానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. రోజురోజుకు వాహనాల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిర్మాణం నిర్లక్ష్యమేందుకు..?



- రామన్నపేటకొలనూరు గ్రామాల మధ్య బ్రిడ్జి పనులు ఇంకెప్పుడు
- మూలుగుతున్న రూ. 1.90 కోట్లు నిధులు
- మెటీరియల్ వేసి, ప్రత్యామ్నాయ రోడ్డు పోసి పనులు ప్రారంభించడంలో కాంట్రాక్టర్ జాప్యం ఎందుకు



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించింది. రోడ్లు, వంతెనల నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టి సారించింది. లో లెవెన్ వంతెనలు శిథిలమైన ప్రాంతాలను గుర్తించి, వాటి స్థానంలో మన్నిక వంతెనల ఏర్పాటుకు నిధులు కేటాయించింది. అధికారుల, కాంట్రాక్టర్ల నిరక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదు. అందులో భాగంగా మండలంలోని రామన్నపేటకొలనూరు గ్రామాల మధ్య ఉన్న లో లెవెల్ వంతెన పూర్తిగా ధ్వంసమైంది. వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం సి సి ఆర్ 202425 నిధులు రూ. 190 కోట్ల నిధులను విడుదల చేసింది. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటే వాహనదారులు భయాందోళనలకు గురయ్యేవారు. శిథిలమైన వంతెన వద్ద పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో రెండు గ్రామాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో నిధుల మంజూరుకు కృషి చేశాడు. సుద్దాల, రామన్నపేట ప్రజలు కొలనూరు మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఈ రహదారి దూర భారం తగ్గిస్తుంది. వంతెన నిర్మాణం పనులు ప్రారంభించాలని 15 నెలల క్రితం శిలాఫలకం వేసి పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. అయినప్పటికీ పనులు ప్రారంభించడంలో నిరక్ష్యం వహించగా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్పందించిన కాంట్రాక్టర్ వంతెన నిర్మాణం వద్ద కంకర, ఇసుక వేయడంతోపాటు ప్రత్యామ్నాయ మట్టి రోడ్డును సైతం ఏర్పాటు చేశాడు. కానీ వంతెన నిర్మాణం పనులు చేపట్టకుండా నిరక్ష్యం చేయడంపై రెండు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరైనప్పటికీ నిర్మాణం పనుల్లో నిరక్ష్యం ఎందుకు వహిస్తున్నారని అధికారుల, కాంట్రాక్టరు పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రూ. కోట్ల నిధులు ఉన్నప్పటికీ పనులు ప్రారంభించడంలో మీనమేశాలు లెక్కిస్తున్న కాంట్రాక్టర్, అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ స్పందించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతున్నారు.

## ■ వెంటనే పనులు ప్రారంభించాలి



**జలగం అరవిందరావు, సర్పంచ్ కొలనూరు**

రెండు గ్రామాల మధ్య శిథిలమైన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించడంలో నిరక్ష్యం ఎందుకు చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

# మగువ.. మగువ..

- ఆమె.. కుటుంబానికి ఆధారం..
- మహిళా లోకానికి ఆదర్శం..
- లక్ష్మి ధైర్యంగా బతుకు బండి లాగిస్తూ..
- ఆటోలో ఊరురా కూరగాయల విక్రయం
- చిరు వ్యాపారంతో కుటుంబ పోషణ

**ప్రభాతవార్త కోనారావుపేట:**



**మగువ.. మగువ.. లోకానికి తెలుసా.. నీవిలువ.. మగువ.. మగువ.. సిసహనానికి సరిహద్దులు కలవా... అనే మాటలను నిజం చేస్తూ.. ఆమె తన కుటుంబానికి ఆధారంగా మారింది.. మొక్కవోని ధైర్యంతో బతుకు బండిని ఈడుస్తూ.. మహిళా లోకానికి నిదర్శనంగా నిలుస్తోంది.. ధైర్యమే ఆమె బలంగా... కుటుంబమే తన బాధ్యతగా భావించి, ఆటోలో ఊరూరా కూరగాయలు విక్రయిస్తూ.. చిరు వ్యాపారంతో కుటుంబ పోషణను భుజాన ఎత్తుకుంది.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఎర్ర లక్ష్మిపై ప్రత్యేక కథనం...** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని అనుముల యాదవ్వ మల్లయ్య దంపతులకు నలుగురు కూతుర్లు అందరికీ వివాహం జరిగినది. అందరికంటే చిన్న కూతురు అయితన లక్ష్మి కరీంనగర్ వద్ద గల గోపాలపురం గ్రామానికి చెందిన ఎర్ర అంజయ్యతో వివాహం జరిగింది. అయితే తన భర్త 2013లో బతుకుదెరువుకోసం సౌదీ అరేరేబియా వెళ్లగా అక్కడ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందాడు. లక్ష్మీకి 8వ తరగతి చదువుతున్న కూతురు నిహారిక, 6వ తరగతి చదువుతున్న కుమారుడు మణి కృష్ణ ఉన్నారు. పిల్లల



చిన్న వయసులోనే భర్త అంజయ్య మృతి చెందగా అప్పటి నుండి తన పుట్టినిల్లు నిమ్మపల్లిలో తల్లి యాడవ్వ వద్ద ఉంటుంది.. లక్ష్మి తండ్రి కూడా తన చిన్న వయసులో చనిపోగా అక్కలు పెళ్లిళ్లు చేసుకుని వారి మెట్టింట్లో ఉంటున్నారు. తల్లి ఒంటరిగా ఇంటి వద్ద ఉంటుండగా, లక్ష్మి అత్త వారి ఇంటి వద్ద వ్యవసాయ భూమి, కనీసం ఉండడానికి నీడలేక పోవడంతో ఆమె కూడాతల్లి వద్దనే పిల్లలతో జీవనం గడుపుతుంది. తల్లి, పిల్లలనే బాధ్యతగా భావించి..తల్లితోపాటు ఇద్దరు చిన్నపిల్లల పోషణను తన బాధ్యతగా భావించిన లక్ష్మి కుటుంబాన్ని ఏదోలా పోషించాలనే తపనలో లక్ష్మి గత ఐదేళ్ల క్రితం కూరగాయల చిరు వ్యాపారం ప్రారంభించింది. తన గ్రామం నిమ్మపల్లిలో కొంతవరకే గిరాకీ అవుతుందని, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్తే మరింత గిరాకీ ఉంటుందని గ్రహించింది. ఇద్దరు పిల్లల చదువులకు, తల్లికి ఆస్పత్రి ఖర్చులు సంపాదించవచ్చని ఆలోచనతో ఏడాది క్రితం రూ.60 వేలు అప్పు చేసి ఒక ఆటో కొనుగోలు చేసింది. అదే ఆటోలో రోజు కోనరావుపేట మండలంతోపాటు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని ఊరురా తిరుగుతూ కూరగాయలు అమ్ముతు కుటుంబాన్ని పోషిస్తోంది. మొగదిక్కు లేకపోయినా మొక్కవోని ధైర్యంతో ఆడబిడ్డ కుటుంబానికి ఆధారమైంది. ఆమె జీవితం యావత్ మహిళా లోకానికి ఆదర్శమని నిమ్మపల్లి గ్రామంతోపాటు మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## ❖ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి



**ఎర్ర లక్ష్మి, చిరు వ్యాపారి, నిమ్మపల్లి**

తన ఇద్దరు పిల్లల చదువులు, తల్లి ఆరోగ్యంతోపాటు కుటుంబాన్ని పోషించుకోవడం బాధ్యతగా భావిస్తున్నా... పిల్లలను ప్రయోజకులను చేయడంతోపాటు తల్లిని బాగా చూసుకోవాలన్నదే తన కోరిక. ఆటో అప్పు తీర్చుకునేందుకు, కూరగాయల వ్యాపారం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించేలా చూడాలి.

# మార్చిలోనే మండుతున్న ఎండలు

- మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు
- 40 డిగ్రీలకు చేరుకున్న ఎండలు

**మంథని ప్రభాతవార్త ;**



గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం సూర్యుడు తన ప్రతాపాన్ని తీవ్రతరం చేయడంతో మార్చిలోనే ఎండలు మండిపోతున్నాయి . మార్చి నెల ప్రారంభం నుండే ఎండలు మండి పోతుండటంతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఉదయం వేళలో వాతావరణం చల్లగా ఉన్న 10 గంటల తర్వాత సూర్యుడు తన ప్రతాపాన్ని చూపెడుతున్నాడు మధ్యాహ్నము నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎండ తీవ్రత ఉధృతంగా ఉండటంతో రోడ్డు పైకి జనాలు రావడానికి జంకుతున్నారు. మార్చి నెలలోనే ఎండలు ఇంత తీవ్ర తరంగా ఉండటంతో ఏప్రిల్, మే నెలలో ఇంకా ఎండలు తీవ్రంగా ఉంటాయో అర్థమవుతుంది. రానున్న రోజుల్లో ఎండలు మరింత మండిపోతాయనీ ప్రజలు భయపడుతున్నారు. మార్చి , ఏప్రిల్ నెలలో పెళ్లిళ్ల ,శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో తప్పనిసరిగా ప్రజలు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎండ తీవ్రతకు భయపడి చాలామంది ఇంటికే పరిమితమై పోతున్నారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎండ వేడిమి తట్టుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈనెల 14 నుండి 10 వ తరగతి పరీక్షలు ప్రారంభం కానుండటంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎండ తీవ్రతకు భయపడి పోతున్నారు. తమ పిల్లలు పరీక్షలు ఎలా రాస్తారు ఎండ వేడిమి కి తట్టుకుంటారా లేదా అనే భయంతో ఆందోళన గురవుతున్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులకు వెళ్లే వారు ఎండ తీవ్రతకు తట్టుకోలేక పోతున్నారు. ఉపాధి పనులకు వెళ్లేవారు కోసం పనిచేసే ప్రాంతంలో వారికి నీడ వసతి తో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా ప్రయాణాలు చేసే వారు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవికాలం ప్రారంభంలోనే సూర్యుడు తన ప్రతాపాన్ని తీవ్ర స్థాయిలో చూపడంతో రానున్న రోజుల్లో మరి ఎంత ఎండలు మండి పోతాయో నని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వేసవి కాలానికి అనుగుణంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# 14 ఏళ్లు నిండిన బాలికలందరూ హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవాలి

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ప్రారంభించారు. సంజన అనే బాలికకు వ్యాక్సిన్ వేయించిన ఎమ్మెల్యే, అనంతరం ఆసుపత్రిలోని




మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణకు శాస్త్రజ్ఞులు కనుగొన్న హెచ్ పి వి వ్యాక్సిన్‌ను 14 నుంచి 15 ఏళ్ల వయస్సు గల బాలికలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టామని, మూడు నెలల పాటు జిల్లా ఆసుపత్రిలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాలికలు తమ గుర్తింపు కార్డుతో పాటు తల్లిదండ్రులలో ఒకరిని వెంట తీసుకువస్తే, వారి సమ్మతితో వైద్యులు టీకా వేస్తారని వివరించారు. జిల్లా ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యమంత్రి సహకారంతో మరో ఎనిమిది నెలల్లో నూతన భవనం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళ లేనిదే సృష్టి లేదని కొనియాడుతూ, జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్తాన్ నాజ్ నయ్యర్, జిల్లా విద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఇతర వైద్యులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా ప్రజాప్రతినిధులు, సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## రావికంటి అనసూర్య చూపు

## సజీవం,నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణానికి చెందిన రావికంటి అనసూ (88) ఆదివారం రోజున వృద్ధాప్యం కారణంగా మృతి చెందారు. పబ్బతి రాజగోపాల్ , వంగల రమేష్ సమాచారము మేరకు సదాశివ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ



ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ కు పంపించారు. మృతురాలు రావికంటి అనసూర్య నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. కుమారులు రావికంటి కృష్ణమూర్తిపద్మ, రవీందర్సుజాత, వెంకటేశ్వర్లుసుమలత, కీర్తిశేషులు లక్ష్మీ ౖరాజంవిజయలక్ష్మి ౖ, కీర్తిశేషులు కేదారిశోభారాణి, కీర్తిశేషులు ప్రకాష్శ్రీదేవి. కూతుర్లు అల్లుళ్ళు తాటిపెల్లి అండాలువెంకటేష్, భూపతి పద్మరాజన్న లకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య , ముత్యాల జగదీశ్వర్ , చిదురాల శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమోళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా సీతారామచంద్రస్వామి ల విగ్రహ ప్రతిష్ఠ........

### ఆలయాన్ని ప్రారంభించిన చైర్మన్,దాతలు.

వీణ వంక,ప్రభాత వార్త:

మండలం లోని గంగారం గ్రామము లో 40లక్ష లు దేవావాదయ,40 లక్షలు గ్రామస్థుల విరాలాలతో నూతనంగా నిర్మించినా సీతా, లక్ష ్మణ,హనుమాన్ రామచంద్ర స్వామి ల ఆలయాన్ని వైభోవో పే తంగా ఆది



వారం ఆలయ కమిటీ చైర్మన్ పింగళి కోమలరెడ్డి,ప్రధాన కార్యదర్శి కా సం రాజి రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు కాసం వీరా రెడ్డి,పుల్లూరి కుమార్,దాత లు నల్ల రవీందర్ రెడ్డి లతో పాటు తదితరులు హాజరై ప్రారంభించారు. అనంతరం మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్రోచరణ ల నడుమ వందాలది భక్తుల వీక్షణలో ఆంజనేయుని విగ్రహం ,సీతారామ లక్ష ్మణ విగ్రహ ప్రతిష్ఠ తో పాటు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ జరిగింది.అనంతరం సీతారాముల కల్యాణానికి పింగళి సంజీవ రెడ్డి పట్టు వస్త్రాలు తలంబ్రాలు తీసు రాగా మంగళ వాయిద్యాల తో వందాలది భక్తుల న డుమా వేద పండితులు కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య ,పంచాయితీ పాలక వర్గం గ్రామస్థులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులను ఆదుకోవాలి.....

వీణ వంక , ప్రభాత వార్త:

మండలం కేంద్రంలోని వీణ వంక పెద్ద చెరువు నుండి అక్రమంగా నీరు



తరలి పోతుండడంతో వీణ వంక మత్స పారిశ్రామిక సంఘం చేపలను పెంపకం కోసం వేసినప్పటి ,నీరులేక పోవడంతో చేపలు మృత్యు వాత పడడంవలన,ఉపాధి లేక మత్స్య కారుల కుటుంబాలు రోడ్డు నా పడే పరిస్థితి దాపురించిందని ఆ సంఘం అధ్యక్షుడు మో టం వెంకటేష్,కార్యదర్శి కుమార స్వామి తో పాటు డైరెక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నీటి పారుదల శాఖ అధికారులు,సంబంధి శాఖ అధికారులు చొరవ చూపాలనీ వారు డిమాండ్ చేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు...

### డిడి చెల్లించి చట్టపరంగా ఇసుక తరలించుకోండి సిఐ నవీన్.

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరు పెరగడంతో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మండల ప్రజలు ఇసుక కావాలనుకునే వారు, డిడి చెల్లించి చట్టపరంగా లీగల్ గా, ఇసుక తరలించుకోవాలి. కాని అనుమతి లేకుండా అక్రమ ఇసుక తరలిస్తున్నటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ నవీన్ హెచ్చరించారు.ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు, ఎస్సై లు, దిలీప్, మధు ల సమక్షంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో సిఐ నవీన్ మాట్లాడుతూ, "చట్టపరంగా కాకుండా ఇసుక తరలించుకున్న, తరలించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని" తెలిపారు."పోలీసుల పేరు చెప్పి ఇసుక తెస్తామని చెప్పే వారి వదంతులు నమ్మవద్దు. అటువంటి వారు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారాన్ని తెలపాలి" అని సిఐ నవీన్ కోరారు.సీఐ నూతనంగా రిపోర్ట్ చేసినప్పటి నుండి ఇప్పటివరకు 28 ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశామని, 13 ట్రాక్టర్ల పై కేసులు పెట్టి కోర్టులో హాజరు పరచామని నవీన్ తెలిపారు.సిపి, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా ను అరికట్టాలని ఇచ్చిన ఆదేశాల ప్రకారం అనుమతులు లేకుండా తీసుకు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా ఇసుక కావాలంటే డి డి కట్టుకొని తీసుకోవాలి" అని సిఐ నవీన్ తెలిపారు. ఎటువంటి వదులుతున్న నమ్మకూడదనీ, ఇసుక అక్రమ రవాణా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు" అని సిఐ నవీన్ హెచ్చరించారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక: నేడు ఉచిత వైద్య శిబిరం..డాక్టర్ నాగరాజు..

కమలాపూర్: ప్రభాతవార్త.!!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 9వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ నందు వైద్య శిబిరం నిర్వహించబడుతుంది.ఈ శిబిరంలో వరంగల్ ఎంజీఎం ప్రత్యేక నిపుణులైన వైద్యులు సేవలు అందిస్తారు. వైద్య శిబిరంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అసంక్రామ్యత వ్యాధుల స్క్రీనింగ్, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం సన్నద్ధత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ప్రసూతి ఆసుపత్రి నుండి స్త్రీ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, కంటి వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ల సేవలు అందిస్తారు. అవసరమైన అన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడతాయని,ప్రజలు ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలియజేశారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పత్తి మార్కెట్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఆటలు ,పాటలతో హోరెత్తించారు. అనంతరం జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి మార్కెట్ చైర్మన్



పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ మహిళ లేనిదే మనుగడ లేదని సృష్టికి మూలమైన స్త్రీలు పురుషులతో పోటీపడుతూ తమ సత్తా చాటుతున్నారని అన్నారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆకాశమే హద్దుగా ఎదుగుతూ సమాజంలో కీలక భూమిక పోషిస్తున్నారని, అయినా ఇంకా వివక్షతకు గురవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు చైతన్యవంతంగా జీవిస్తే కుటుంబాలు గర్వంగా నిలబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బేతిగల్ సర్పంచ్ చొప్పరి స్వరూప, మడిపల్లి సర్పంచ్ పసుల తిరుమల వెంకటేష్, పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత పద్మ, కౌన్సిలర్లు పోలు దివ్య, మైస శిరీష, వార్డు మెంబర్లు హసీనా, గుజ్జుల అనూష, కృష్ణవేణి, దొడ్డె లావణ్య ,బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా విలేజ్ లీడర్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదవారి ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది ప్రణవ్..

కమలాపూర్: ప్రభాతవార్త.!!

కమలాపూర్ మండల పరిధిలోని శంబునిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు మోడెం మాలినిశివ నూతన గృహ ప్రవేశానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పేదవారి ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారుల కళ్లలో ఆనందం వెలకట్టలేనిదని అన్నారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేళ్ల ఇంటి నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో మొదటి విడతగా కొన్ని ఇళ్లు టీకేటాయించామని, మరల రెండవ విడతలో అర్హులైన వారికి మరిన్ని ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు, శంభునిపల్లి గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా కౌన్సిలర్లకు సన్మానం..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ మహిళ కౌన్సిలర్లను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) కమిషనర్ యండి ఆయాజ్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మేనేజర్ జి రాజిరెడ్డి, కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని అన్ని రంగాలలో రాణించాలని ఇల్లాలే ఇంటికి దీపం అని అన్నారు.మీరు బాగుండి మీ కుటుంబాన్ని మన జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడపాలని తెలిపారు.



## పారమితలో వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో "త్రింశత్ వైభవం" అనే పేరుతో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా రెండవరోజు ఆదివారం ముగింపు వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే ఆహ్లాదకరమైన నృత్య ప్రదర్శనలు, భక్తి పారవశ్యమైన గేయాలాపనలు,సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లోని పాఠాలు మార్కులకే పరిమితం కాకుండా, ప్రపంచంలో శరవేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందాలన్నారు.. విద్యార్థిలోని ప్రతిభను, క్రమశిక్షణను,సాంస్కృతిక వారసత్వాన్ని వెలికితీయడమే ఉద్దేశ్యంతో పారమిత పాఠశాల ప్రారంభించి, ముప్పై సంవత్సరాలలో ఎన్నో మైలురాళ్లను అందుకున్నట్లు తెలిపారు.అలాగే విద్యార్థులు సైతం రాబోయే మార్పులను ఊహించి కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించుకుంటూ ఉండాలన్నారు.. ప్రస్తుత సమాజాన్ని అర్థంచేసుకొంటూ, మారుతున్న టెక్నాలజిని విద్యా విషయాలకు అనుసంధానించుకుంటూ, ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా ముమ్ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యా యులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్ పి వి)వ్యాక్సినేషన్ కేంద్రం ప్రారంభం...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం డిస్ట్రిక్ట్ ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సాజిదా అతారి, సూపరిండెంట్ డాక్టర్ బి రమేష్ తో కలిసి హెచ్ పి వి వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ పి వి వ్యాక్సినేషన్ వేసుకోవడానికి వచ్చిన బాలికలకు ఈ వ్యాక్సినేషన్ వేసుకోవడం వలన జరిగే ప్రయోజనాల గూర్చి వివరించారు.గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నుంచి రక్షణ కల్పించే ప్రాథమిక నివారణ మందే ఖిహెచ్‌పీవీ వ్యాక్సిన్ అనిఈ వ్యాక్సిన్ 100!! సమర్థవంతంగా పనిచేస్తుందని, సురక్షి తమైనదని గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు యోని, కొన్ని రకాల గొంతు క్యాన్సర్లు, జననేంద్రియ మొటిమలను నివారించడంలో కూడా ఈ వ్యాక్సిన్ తోడ్పడుతుందని తెలిపారు.వ్యాక్సినేషన్ వేసుకున్న బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ అందజేశారు.ఈ వ్యాక్సిన్ మూడు నెలల పాటు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో వేయడం జరుగుతుందని,14వ సంవత్సరం జన్మదినం జరుపుకున్న బాలికలు 15వ జన్మదినం చేసుకొనని బాలికలు ఈ వ్యాక్సిన్ వేసుకోవడానికి అర్హులని అర్హులైన బాలికలు తమ వెంట ఆధార్ కార్డు తీసుకొని వ్యాక్సిన్ వేసుకోవాలని అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఫాతిమా,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ అరుణ,ఆరోగ్యశాఖ సిబ్బంది నరేందర్, మంజుల, సాజిదా పర్వీన్, రజిత,రాధా, సంధ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి ఉద్యమాలు ఏబీవీపీకే సాధ్యం...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన విభాగ స్థాయి జ్ఞాన భారతి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థి శక్తిని దేశ నిర్మాణానికి దారి తీసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంటకు చెందిన ఆకుల రాజేందర్, పాకల రవీందర్ రెడ్డి కార్యక్రమానికి హాజరై విద్యార్థి ఉద్యమాలకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. అలాగే పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, టంగుటూరు రాజ్ కుమార్, గొట్టముక్కల సురేష్ రెడ్డి, ఆవుల తిరుపతి, బుద్ధి చందు తదితరులు కార్యక్రమంలో పాల్గొని జ్ఞాన భారతి కార్యాలయాన్ని ప్రారంభించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మంచి విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి భావాలు పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పనిచేస్తున్న ప్రముఖ విద్యార్థి సంస్థగా నిలిచిందన్నారు. విద్యార్థులలో జాతీయ భావన, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.జ్ఞాన భారతి కార్యాలయం ద్వారా విద్యార్థులకు విద్యా సంబంధిత మార్గదర్శనం, పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇది కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు అవసరమైన సహాయం, సలహాలు అందించే వేదికగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని చెప్పారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరూ విద్యార్థుల అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.విద్యార్థి సమాజం బలంగా ఉంటేనే దేశం బలంగా ఎదుగుతుందని నాయకులు తమ ప్రసంగాల్లో వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ దినోత్సవ సందర్భంగా ఉప సర్పంచ్ కీలక నిర్ణయం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తనుగుల గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తనుగుల గ్రామ ఉపసర్పంచ్ అంబాల స్వప్న రజనీకాంత్ గ్రామంలో ఏ కుటుంబంలో అడబిడ్డ జన్మించిన వారి కుటుంబం లోకి మహాలక్ష్మి వచ్చిందని సంతోషంగా భావించి వారి కుటుంబానికి రూ2100 బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తనుగుల గ్రామ సర్పంచ్ జక్కె కిరణ్ పాలకవర్గం అంగన్వాడి టీచర్లు,వివో, ఏఎన్ఎం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మడికొండ సురేందర్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యదర్శి ఝాన్సీ, మహిళ వార్డు సభ్యురాళ్లు, మహిళ సంఘాల సభ్యులు,గ్రామ మహిళలను సర్పంచ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు సాధించిన విజయాలు గుర్తు చేసుకోవడానికి, సమాజంలో సమాన హక్కులు, గౌరవం దక్కాలని పోరాడేందుకు ఈ రోజు గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయశ్రీ, వార్డు సభ్యులు మోనిక, స్వర్ణలత, గ్రామస్థులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పెంచన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం నిరసన.....

### పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి.....

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట గాంధీ చౌక్ వద్ద వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించి. నిరసన తెలిపారు.

నిరసన ప్రదర్శనలో భాగంగా ఖాళీ గ్యాస్ సిలిండర్ చౌరస్తాలో పెట్టి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు పెరగకుండానే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మాత్రం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు.

"గ్యాస్ ధరల పెంపు అనేది కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదని ఇది ప్రజల జీవన ప్రమాణాలపై చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. ఉజ్వల పథకం పేరుతో ఉచిత కనెక్షన్లు ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు రీఫిల్లింగ్ ధరలను ఆకాశానికి గ్యాస్ ధర పెంపు మూలంగా ఉమ్మడి జిల్లా ప్రజలపై నెలకు అదనంగా 9 కోట్ల భారం పడుతుందన్నారు. గృహ వినియోగ సిలిండర్ పై రూ 60,కమర్షియల్ సిలిండర్ పై రు115 రూపాయలు పెంచడం మూలంగా సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. 2014 కు ముందు గ్యాస్ సిలిండర్ ధర 500 లోపు ఉంటే బిజెపి ప్రభుత్వం వచ్చిన 12 సంవత్సరాల కాలంలో వెయ్యికి చేరుకుందన్నారు. పెరిగిన ధరలు సామాన్య ప్రజలతోపాటు చిరు వ్యాపారులపై కూడా భారంగా మారిందన్నారు. గ్యాస్ బుకింగ్ వ్యవధిని పెంచడం కూడా



సామాన్యులను ఇబ్బంది పెట్టినట్టే అన్నారు. మోడీ ప్రభుత్వం మహిళా దినోత్సవం ముందు రోజు గ్యాస్ ధరలు పెంచి మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు.గ్యాస్ ధరలు పెరగడంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతాయని, రవాణా చార్జీల భారం కూడా పడుతుందన్నారు.

పెంచిన వంటగ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.

గ్యాస్ సబ్సిడీని పునరుద్ధరించి వినియోగదారుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్ , మండల కమిటీ సభ్యులు కన్నాము సదానందం, వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్, మారపల్లి కిరణ్,పుల్లూరి రాములు, సాగర్ల కుమార్, గేరా రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే విజేతల్లో మండల విద్యార్థులు




**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా ధర్మపురిలోఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే,కుంగ్ ఫులో మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు.స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో7మంది కుంగ్ ఫు విద్యార్థినిలు పాల్గొని వివిధ విభాగాలలో,టీం కటా,సింగిల్ కటా విభాగాలలో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు.సబ్ జూనియర్ బాలికల కటా విభాగంలో సహస్ర బంగారు పథకం,టీం కటా విభాగంలో వొళ్ళాల స్నేహిత,శ్రీహర్ష, భారతి, మధుప్రియలకు వెండి పథకాలు,అలాగే అక్షర, సాయిప్రియలు కాంస్య పథకాలు సాధించారని తెలిపారు.శిక్షణ ఇచ్చిన మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ తో పాటు,విద్యార్థులను ప్రోత్సహించి పోటీలకు పంపిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్షక బట నిలయములో మహిళ అధికారికి ఘన సత్కారం

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అపూర్వను ఎస్సై గణేష్ ఆధ్వర్యములో శాలువాతో సత్కరించారు.ఈ సందర్బంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిలో వుండాలని అన్నారు.

## పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ కు సన్మానం

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవళికను ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యములో శాలువాతో సత్కరించారు.ఈ సందర్బంగా ఎస్ ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.ముఖ్యంగా ఈ మధ్య కాలములోమహిళలు రక్షణ ఏ మాత్రం తీసిపోకుండా ముందుకు సాగడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ,హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## వెల్జీపూర్ లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో మండలములోని వెల్జీపూర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆరంభించినట్లు సర్పంచ్ నవీన్ పేర్కొన్నారు.ఏ డబ్ల్యూ పి నిధులతో ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణం,సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంకణాల శ్రావణి, కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



కొండాపూర్ గ్రామములో మహాత్మ జ్యోతిబాపులే గ్రంధాలయ వ్యవస్థాపకులు మర్వాడి గంగరాజు ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కో ఆర్డినేటర్ బోనాల రోజా మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ,రాజకీయ,రంగాల్లో ముందజలో వుండాలని అన్నారు.ఈ కార్యక్రమములో గ్రంధాలయ ఛైర్మన్ కనిమేని పెంటారెడ్డి, వైస్ చైర్మన్ పెద్దూరీ శ్రవణ్,గంత రాజు,మందా బాల్ రెడ్డి,మార్వడి మోనిక,శ్రీనివాస్,దగ్ర సతీష్,చిగురు నర్సయ్య,బాబా,వెంకటేష్,నాగెల్లి దేవవ్వ,మానుక లత,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు

**మార్చి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ త్రినగరాలు అయిన వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ(యుజిడి)నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్రముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ.5257.20 కోట్ల భారీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె. ఆర్.నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నాడు ఎన్నికల్లో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని ముఖ్యమంత్రి ని కోరడం, నేడు నిధులు మంజూరు చేసి పనులకు పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాపై అమితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిలబెట్టుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమైందని తెలిపారు. చాల్కొన్నారు.జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక మౌలిక వసతులు అత్యవసరమని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అమలులోకి వస్తే నగరాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వరంగల్ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని, భవిష్యత్తులో నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే,నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి కి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజ అభివృద్ధికి మహిళా శక్తి అవసరం

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను**

**మార్చి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



వరంగల్1 డిపోలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో మహాలక్ష్మి ్మ పథకం అమలవుతుందంటే అది మహిళల వల్లనే అని అన్నారు. అంతేకాక అత్యధిక మహిళా ఉద్యోగులు ఉన్న సంస్థ ఆర్టీసీ అని అన్నారు. సమాజ అభివృద్ధికి మహిళా శక్తి ఎంతో అవసరమని అన్నారు. ఆర్టీసీ లోనే కాక ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. మహిళా ఉద్యోగులు కుటుంబ బాధ్యతలతో పాటు, ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ శ్రీమతి పి. అర్పిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సూపర్‌వైజర్లు, మరియు మహిళా ఉద్యోగులను రీజినల్ మేనేజర్ డి. విజయభాను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో డిపో మేనేజర్ శ్రీమతి పి. అర్పిత, పిఓ డి. సైదులు, ఏటీఎం మల్లేశం, వరంగల్ 1 డిపో ఎం ఎఫ్ అమల, వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, పరకాల డిపో ఎం ఎఫ్ రాజశ్రీ, పరకాల డిపో ఎస్ టి ఐ కృష్ణకుమారి, ఆర్.ఎం. పిఏ రమేష్, మహిళా ఉద్యోగులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలియువజన కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి

**మార్చి 08, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె శ్రీగోధ అల్లుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుందాలని అన్నారు. అరెపెల్లిలోని మెరియాడియన్ పాఠశాలలో నిర్వహించిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులకు సర్టిఫికేట్లు అందజేశారు. చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని చిన్నారులను ప్రోత్సహించారు.అనంతరం హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో నిర్వహిస్తున్న శాంతి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## మహిళ కానిస్టేబుళ్లకు సన్మానం

**ఆత్మకూరు : ప్రభాతవార్త మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుళ్లను సీఐ సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రమాదేవి, స్వాతి లను శాలువాలతో సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర అనిర్వచనీయమైనదని మహిళలు ఇంటా బయట సేవలందిస్తూ సమాజ హితానికి పాటు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వారు అందించే సేవలు వెల కట్టలేని వని అన్నారు మహిళల ను గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. కార్యక్రమంలో ఎసిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ శక్తితోనే దేశ ప్రగతి సాధ్యం

## -- న్యాయమూర్తి పద్మ సాయిశ్రీ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

స్త్రీ శక్తితోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని హుజూరాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయిశ్రీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం హుజూరాబాద్ పట్టణంలో పోలీస్ శాఖ, ఆర్టీసీ, మున్సిపల్ కార్యాలయం, టాప్ర ఆధ్వర్యంలో, పిరమిడ్ స్పిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళామణులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి పద్మ సాయిశ్రీ మాట్లాడుతూ... నాటి కాలంలో మహిళలను అబలలుగా భావించేవారని కానీ నేటి యుగంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సబలులుగా మారారని అన్నారు. నేటి తరంలో మహిళలు రాష్ట్రపతిగా, గవర్నర్ గా, టీచరుగా, డాక్టర్ గా, శాస్త్రవేత్తగా, రాజకీయ నాయకురాలిగా ఎదిగారని అన్నారు. మహిళ ఒక కుటుంబంలో తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, అనేక పాత్రల్లో ఒదిగిపోతూ ఆ కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వీణ ప్రణతి మాట్లాడుతూ... మహిళలు తమ కృషితో సమాజంలో ఎంతో ఎత్తుకు ఎదిగారని అన్నారు. అనంతరం హుజూరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ.... కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం అని, ఆమె మూలంగానే ఆ కుటుంబం ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలు సమాజంలో కొన్ని రకాలైన వివక్షతలకు గురవుతున్నారని, పోలీస్ శాఖ మహిళలకు అండగా షి టీములను ఏర్పాటు చేసిందని అన్నారు. మహిళలకు ఎక్కడ హక్కులకు భంగం వాటిల్లిన వెంటనే చట్ట ప్రకారం రక్షణ పొందే పరిస్థితి ఉందన్నారు. మైనర్లపై ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చిన వారి హక్కులకు భంగం వాటిల్లిన ఫోక్సో చట్టం ఉందని వివరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు, డాక్టర్ స్వరూప రాణి, చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, ఏడిపి సునీత, ఎంపిడిఓ తూర్పాటి సునీత, జమ్మికుంట ఎంపిడిఓ పద్మావతి, ఎస్ఐ స్వాతి తో పాటు ప్రజా ప్రతినిధులను మహిళా ప్రముఖులను సన్మానించారు. అలాగే పిల్లలు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**-- ఆర్టీసీ డిపోలో...**

హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా కండక్టర్ విజయను డిఎం రవీంద్రనాథ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య, ఎస్.బి.ఐ సారయ్య, పలువురు మహిళా ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

**-- మున్సిపల్ కార్యాలయంలో....**

హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సొల్లు సునీత, బంద వెన్నెల, మేకల స్వరూప, సందమల్ల పుణ్య, కోయల్ కార్ భారతి, అధికారులు పాల్గొన్నారు.

**-- టాప్ర ఆధ్వర్యంలో....**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్లు సొల్లు సునీత, కేసిరెడ్డి లావణ్య, కొండా ప్రశాంతి, అంగన్‌వాడీ టీచర్ కోటోజు జ్యోతి రాణి, బింగి సుజాత లను ఘనంగా టాప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీకట్ల సమ్మయ్య, సందేల వెంకన్న, బింగి కరుణాకర్, వెంకటయ్య, హరికిషన్, వీరస్వామి, బుచ్చిరాజం, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**-- పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో....**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పిరమిడ్ స్పిరచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తులు పద్మ సాయిశ్రీ, వీణ ప్రణతి, ఏసిపి వాసంశెట్టి మాధవిలు మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని, మహిళా అభ్యున్నతి వల్లనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులను, ప్రముఖ మహిళలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, న్యాయవాది కంకణాల విజయ రెడ్డి, పిరమిడ్ ధ్యాన గురువు చింత అనిల్ కుమార్, తాళ్లపల్లి రమేష్, జేకే ప్రభాకర్, మూగల రాజిరెడ్డి, ధనవర్ల రాజు, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. 29వ వార్డు కౌన్సిలర్ బొరగాల మొగిలి ఆధ్వర్యంలో పలువురు మహిళలకు సన్మానం జరిగింది.








# మాజీ ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ చేసి వ్యాఖ్యలపై చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించారు. వాస్తవాలు తెలుసుకోకుండా మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనవసర ఆరోపణలు చేయడం తగదని వారు పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగలేదని, అర్హులైన పేదలను పక్కనపెట్టి కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందించారని



కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ ద్వారా అందించే ట్రాక్టర్లు, రోటావేటర్లు వంటి వ్యవసాయ యంత్రాలను కూడా అర్హులైన రైతులకు కాకుండా ఎక్కువగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే కేటాయించారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రైతులకు సమానంగా లభించాల్సిన సబ్సిడీ పథకాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని, ప్రజల డబ్బుతో చేపట్టిన ప్రాజెక్టులను కూడా కమిషన్ల కోసమే అమలు చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అలాగే గౌరవెల్లి ప్రాజెక్ట్ విషయంలో కూడా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ కోసం భూములు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం, పునరావాసం కల్పించడంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌కు కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్, సర్పంచ్ లు గోగురి లక్ష్మి మురహరి రెడ్డి, అలువాల శంకర్, మండల నాయకులు పూదరి వేణు, షాబుద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, బదుకోలు దేవేందర్ రెడ్డి, ఎనగందుల లక్ష్మణ్, దోమ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కంటి పరీక్షలు..

కమలాపూర్: ప్రభాతవార్త.!!

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబాల గ్రామ ఉప సర్పంచ్ బోయిని శ్రావణ్, బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట అనిల్, గండ్రకోట శ్రావణ్, గంధసిరి రజినీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ ఉచిత కంటి పరీక్ష కేంద్రంలో గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లేనెస్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా గండ్రకోట అనిల్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంబాల గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, లేనెస్ పరీక్షలు చేయడం జరిగింది.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మండలంలోని చిలువకోడూరులో గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వం లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవిరాజ్, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి

మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణారావు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని కొడిమ్యాల మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్న గ్రామపంచాయతీలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆయన తెలిపారు. వెయ్యి మంది జనాభా ఉన్న చిన్న పంచాయతీలకు ట్రాక్టర్ డీజిల్, విద్యుత్ చార్జీలు, మోటర్లు మరియు చేతి పంపులు, పైప్‌లైన్ మరమ్మతులు, పండుగల నిర్వహణ, గ్రామ పరిశుభ్రత, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు వంటి అవసరాలకు కూడా సరిపడా నిధులు లేవని పేర్కొన్నారు. పంచాయతీలు వసూలు చేసే ఇంటి పన్నులు, ఇతర ఆదాయాలను సబ్ ట్రెజరీలో జమ చేసి, తీర్మానాల మేరకు చెక్కులు జారీ చేసినప్పటికీ, ప్రభుత్వం ఫ్రీజింగ్ విధానం కారణంగా సంవత్సరం దాకా కూడా సంబంధిత వారికి డబ్బులు జమ కావడం లేదని ఆయన విమర్శించారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చే నిధులు కూడా పూర్తిగా అందడం లేదని, వాటిలో మూడు శాతం పంప్ మెకానిక్, మండల కంప్యూటర్ ఆపరేటర్ వేతనాల కోసం మండల పరిషత్‌కు ఇవ్వాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో గ్రామపంచాయతీలపై ఆర్థిక భారం పెరుగుతోందని, కాబట్టి పంచాయతీల్లో పనిచేసే కార్మికుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పునుగోటి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు లాగల రాజేశం, ఐలయ్య, మల్యాల అనసూర్య, అర్చన, స్వప్న, సుమలత పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును దిశా నిర్దేశం చేసేది ఉపాధ్యాయులే

జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇషా స్కూల్లో నిర్వహించినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం నేర్పి విద్యతో పాటు వినయం నేర్పి సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రామ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పాఠశాలలో కూడా అదే పంథా కొనసాగించాలని వారన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు స్వీటీ అనూప్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని బ్రెస్ట్ క్యాన్సర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారి సతీమణి రాధిక డాక్టర్ సాయి ప్రణీత మున్సిపల్ కౌన్సిలర్ అరవ లక్ష్మి ్ర పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళా అసోసియేషన్ అధ్యక్షురాలు జమున నిర్వహణ కమిటీ సభ్యులు చందన విద్య పద్మ శ్రీదేవి అనుజ ప్రశాంత్ మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

గార్ల, మార్చి 8, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని ఐతపు మంగపతిరావు భవన్‌లో ఐద్వా ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మల్లెల నాగమణి అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత పాల్గొని మహిళల ఖ్యాతి గురించి కొనియాడారు. అనంతరం కందునూరి అనంతలక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మ, సుజాత, ఉమావతి, కేస్లీ, శ్రీలక్ష్మి, కమల, నీలమ్మ, జ్యోతి, రాణి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

-----

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గ్రామ అభివృద్ధిలో మహిళలల పాత్ర కీలకం

సర్పంచ్ మంతెన చంటి

రామగిరి ప్రభాతవార్త:



మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా గ్రామ అభివృద్ధిలో మహిళలల పాత్ర కీలకమని బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఐకెపి సీసీలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామ మహిళా సిబ్బందిని శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ వార్డు సభ్యుడు గర్రెపల్లి ప్రశాంత్ గ్రామ ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు గడువు పెంపు

ఈ నెల 10 వరకు అవకాశం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు గడువును పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 10వ తేదీలోపు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19, 2026న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. విద్యార్థుల సౌకర్యార్థం గోదావరిఖని, పెద్దపల్లి బస్టాండ్‌ల నుండి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మహిళలే సమాజానికి శక్తి వనరులు

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

మహిళలే సమాజానికి శక్తి వనరులని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ



మున్సిపాలిటీ ఆధ్వర్యంలో త్రినేత్ర ఫంక్షన్ హాల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు, వివిధ క్రీడాంశాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. విజేతలను, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలను ఆయన అభినందించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, వైద్యులు, మహిళలు పాల్గొన్నారు.

# గార్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గార్ల, మార్చి 8, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ గంగావత్ రాంసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా గ్రూపు మహిళలు, మాజీ సొసైటి డైరెక్టర్, గ్రామపంచాయతీకి సంబందించిన మహిళలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ, వార్డు సభ్యులు హరిప్రసాద్, బాలు, సాయికుమార్, జ్యోతి, స్వాతి, శోభ, నాగమణి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మండలంలోని చిలువకోడూరులో గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వం లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవిరాజ్, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముంబైలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముంబయి లో తెలుగు మహిళ గ్రూప్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. వర్లి ప్రాంతానికి చెందిన కాపర్ వేణి పూజిత నాయకత్వంలో టాటా/కేమ్ ఆసుపత్రి సమీపంలో ఉన్న అవసరమైన వారికి సుమారు 250 వెజ్ పులావ్ భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ మహిళలు సమాజ సేవలో ముందుండి అవసరమైన వారికి సహాయం చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పూజిత కపర్వేని నాయకత్వంలో నిర్వహించగా సభ్యులు రామగిరి దివ్యభారతి, లత పస్గంటి, అనిత పస్గంటి, సుజాత జిందం, బుచిరాజు కపర్వేనా, అనిత ఇన్లా, చంద్రకళ నర్మల, భూమిక ధాత్రక్, వనిత ఆదేపు, సుమలత నర్మల, అపర్ణ కపర్వేనా, జయశ్రీ బైరి, రేఖ గుజ్జా, శ్యామల జంకుట్, సౌజన్య కాశేవేని, సంగీత ఆదేపు, త్రిషా దేకొండ, జ్యోతి మూటా తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్దరించాలని సిపిఎస్ జిల్లా అధ్యక్షుడు నాగముణి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఆవునూరి రవి, ముబీన్ అహ్మద్, మహ్మద్ రఫీక్, కొప్పుల నాగరాజు, దస్తగిరి, వీరన్న, మేకుల కుమార్, రమేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లు,వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలు,మహిళా ప్రజా ప్రతినిధులను సర్పంచ్ తొగరు శ్రీనివాస్,గ్రామ పంచాయితీ పాలకవర్గం శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రానిస్తున్నారని వారు ఇంటిని ఎలాగైతే క్రమశిక్షణతో నడిపిస్తారో వాళ్ళ విధుల పట్ల అంతే అంకిత భావంతో పని చేస్తూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల కనకయ్య,పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,వార్డు సభ్యులు నల్ల లావణ్య,రంగు చంద్రకళ,తీగల అశోక్ గౌడ్,బుర్ర పద్మ,శాహీన బేగం,సంకెండ్ల శోభ,కల్లేపెల్లి స్వామి,కల్లెపెల్లి మహేందర్ లు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ యూనివర్సిటీ మహిళా కౌన్సిలర్లు పాల్గొని మహిళల సాధికారత, సమాజ నిర్మాణంలో వారి పాత్రపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సమన్వయకర్త డాక్టర్ జి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లైన రాధిక, శ్రావంతి, సమత, సుమలత, అరుణ, నాగమణి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్యామ్, కాంపెల్లి సతీష్, జెట్టి రాము, సుద్దాల శ్రీనివాస్, సాగర్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. మహిళల పురోగతికి సమాజం కలిసి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

## ఆకెనపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజానికి వెన్నుముకలాంటివారని అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో పురుషులతో సమాన అవకాశాలు కల్పించినప్పుడే కుటుంబం, సమాజం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు శారీరకంగా ధృడంగా ఉండి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళలు, బాలికలు స్వేచ్ఛగా మరియు నిర్భయంగా జీవించే పరిస్థితులు కల్పించినప్పుడే సురక్షి త సమాజం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, జీపీఓ ఎన్. శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఐలవేణి అనసూర్య, వార్డు సభ్యులు మర్రి రాజ్‌కుమార్, ఉప్పులేటి మల్లమ్మ, మెండే కవిత, ఉప్పులేటి పద్మ, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, మంథని మహేందర్, ఏఎన్ఎం సరిత, అంగన్వాడీ కార్యకర్త సున్నం విజయలక్ష్మి , లావణ్య, పాఠశాల చైర్మన్ గెల్లు రజిత–కుమార్, ఆశా కార్యకర్త ఉప్పులేటి రాజేశ్వరి, మహిళా సంఘ అధ్యక్షురాలు పిట్టల మంజుల, సామల కుమార్, ఆకుల రాము, ఆగి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సివిల్ ర్యాంకర్‌కు ఘనంగా సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల ఆలిండియా యూపీఎస్సీ సివిల్స్ లో 748 ర్యాంకు సాధించిన సోదరి రాహుల్ ఆదివారము జగిత్యాల లోని ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవా సదన్ అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం శివశంకర్ మాట్లాడుతూ గురువులకు కీర్తి తెచ్చి పెట్టింది శిష్యుల వలనేనని గురువు అన్ని రంగాలలో ప్రతిభ కనబరచక పోవాల్సి కానీ ప్రతిభావంతులైన శిష్యులను తయారు చేయగలరని అన్నారు సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన జగిత్యాల జిల్లా రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన పూదరి గంగ లక్ష్మి ్మ మల్లేశం కుమారుడు రాహుల్ కష్టానికి తగ్గట్లుగా ఫలితం దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్య శంకర్ కాలగిరి బాపురెడ్డి ఎలిమిలి సత్తయ్య కస్తూరి రాధా కిషన్ బాలకృష్ణ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అనంతరం అధ్యక్షులు సూరజ్ శివ శంకర్ మార్గదర్శి ముద్దు రామకృష్ణయ్య జీవిత చరిత్ర పుస్తకం సివిల్ ర్యాంకర్ పూదరి రాహుల్ కు అందించారు

## ఎమ్మెల్యే అబద్ధాలు మాట్లాడవద్దు

### ఎమ్మెల్యే సంజయ్ ఎంపీ అరవింద్ ను విమర్శించడం సరికాదు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అబద్ధాలు మాట్లాడవద్దని నిజాంబాద్ ఎంపీ అరవింద్ పై తప్పుడు మాటలు మాట్లాడవద్దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోస్ శ్రావణి పేర్కొన్నారు భారతీయ జనతా పార్టీ జగిత్యాల్ నియోజకవర్గ కార్యాలయం "కమల నిలయం" లో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్.బోగ శ్రావణి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమే ఆకాంక్షించారు కానీ రాజకీయాలలో మహిళలను అన్గదొక్కే ఆలోచనలు జగిత్యాల నియోజకవర్గం లో జరుగుతున్నాయి అన్నారు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కి సహకరించతేలేదు.. అని అనడం సరి కాదన్నారుకానీ నియోజకవర్గ పరిధి లో గల రోల్లవాగు ప్రాజెక్ట్ గురించి ఎంపీ అరవింద్ కేంద్ర మంత్రివర్యులను లిఖితపూర్వకం అడగగా, దానికి కేంద్ర మంత్రివర్యులు సంబంధిత లేఖ లో పూర్వైస్ 2.0 పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రపోసల్ పెట్టలేదు అని స్వయానా కేంద్రమంత్రి లి ఖితపూర్వకంగా తెలిపారు అన్నారు నగర వాన్ యోజనా కింద ఎంపీ జగిత్యాల నియోజకవర్గం కి 2కోట్లు శాంక్షన్ చూపించగా, మొదటి విడత 1.4 కోట్లు విడుదల అయ్యేయి, దానికి సంబంధిత ఖర్చు వివరాలు కేంద్రప్రభుత్వంకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేక పోవడం వల్ల మిగిలిన 60లక్షలు విడుదల చేయలేదు, అని కేంద్ర మంత్రివర్యులు భూపేందర్ జి లి ఖియాహపూర్వకంగా అందించడం జరిగింది. 1.4కోట్ల వివరాలు ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు అన్నారుకేంద్రం నుంచి హెన్ హెచ్ 61 ,63 కింద బ్రిడ్జిలు, అండర్పాస్ లు ఎంపీ అరవింద్ నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించారు. ఎమ్మెల్యే కు విషయం తెలియదా అన్నారుజగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్ ఎందుకు చేయలేకపోతున్నారు అన్నారుప్రధాని నీ చదువుకోలేదు అని ఎమ్మెల్యే విమర్శించడం ఏమిటీ..మోడీ పేరు ఉచ్చరించే అర్హత్ లేదు మీకు.వారిని వివిధ దేశాధి నేతలే అనుసరిస్తున్న పరిస్థితి ప్రజలు గమనిస్తున్నారు అన్నారు కేంద్రియ విద్యాలయం వల్ల పట్టణ, గ్రామాల విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది, నుంచి మన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది, దీనికి ఏమ్మెల్యే ఎందుకు అడ్డుపడ్తున్నారు 10 ఎకరాల స్థలం ఎందుకు ఇవ్వలేకపోతున్నారు..చలిగల్ లో కాకుండా మీ సొంత లాభం కోసం మీ గ్రామం లో ఏర్పాటు చేయాలని ఎందుకు అంటున్నారు..మామిడి మార్కెట్ కు 25ఎకరాల స్థలం ఇచ్చిన మీరు కేంద్ర విద్యాలయం కు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి అన్నారు




## 10న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహాధర్నా

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీవీఏఈ జేఏసీ చైర్మన్ తుళ్ల నాగరాజు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఎఇజెఎసి) ఆధ్వర్యంలో మార్చి 10న హైదరాబాద్ సెక్రటేరియట్ వద్ద ఉన్న టిజి ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు భారీ నిరసన చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, విద్యా అర్హతల మేరకు కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ 'మహాధర్నా'కు పిలుపునిచ్చారు. అన్ మ్యాన్, స్పాట్ బిల్లర్, పీస్ రేటు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీవీఏఈ జేఏసీ చైర్మన్ తుళ్ల నాగరాజు కోరారు. విద్యుత్ శాఖలో బ్రిటిష్ కాలం నాటి 1947 స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ అమలు చేస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అన్యాయాన్ని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. 2019లో రిక్రూట్ అయిన జేఎలఎంలకు సర్వీస్ రూల్స్ వర్తింపజేసి ప్రమోషన్లు ఇచ్చారని, కానీ 20 ఏళ్లుగా పనిచేస్తున్న ఆర్టిజన్లకు మాత్రం గ్రాట్యుటీ, లీవ్స్, తెలంగాణ ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎనఎంఆర్ కార్మికులను రెగ్యులర్ చేసిన దాఖలాలు ఉన్నాయని గుర్తు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో అదే రోజు సమ్మె నోటీసు అందజేస్తామని, కార్మికులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళల ఆత్మగౌరవానికి అద్దం పట్టిన మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మహిళల సాధికారత, ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్లు, విజయగాథలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు భావోద్వేగానికి లోనయ్యారు. మహిళలు ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష ్యమైనా సాధ్యమని అతిథులు పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారికి విద్య, ఆర్థిక స్వావలంబన కల్పించడం అవసరమని అన్నారు. కార్యక్రమానికి శివ సాయి డైరెక్టర్ కమల, షేర్ హోల్డర్ శ్రీధర్, కార్పొరేటర్ రమాదేవి, మాజీ మేయర్ జాలిరాజమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు మహిళా సభ్యులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా పడేసిన చనిపోయినా కోళ్లు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలంలోని గండి వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందిన సుమారు ఏడు వందల కోళ్లను పడేయడంతో ఆ ప్రాంతానికి వెళ్లే రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట పొలాల దగ్గరే మృతి చెందిన కోళ్లను మూడు వేర్వేరు ప్రాంతాల్లో పడేసారని కోళ్ల పడేసిన ప్రాంతమంతా దుర్వాసన వస్తుందని పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. మృతి చెందిన కోళ్లను కుక్కలు లేదా కోతులు ఇతర జీవాలు తింటే వేసవి కాలం కాబట్టి వాటికి రోగాలు వెర్రి వచ్చే అవకాశం ఉందని అన్నారు. కోళ్ల ఫారాల యజమానులు మృతి చెందిన కోళ్లను గుంత తీసి పూడ్చాలని కోరారు. వేసవి కాలం కాబట్టి కోళ్ల ఏ వ్యాధితో చనిపోయాయో పశు వైద్యాధికారులకు తెలిపి వైద్యపరీక్షలు నిర్వహించకుండా గుట్టుచప్పుడు కాకుండా రాత్రి సమయంలో పడేయడం ఏంటని కోళ్ల ఫారాల యజమా నులను ప్రశ్నించారు. వేసవి కాలంలో కోళ్లకు వ్యాధులు సోకె అవకాశం ఉందని అధికారులు ఇట్టి విష యంపై చర్యలు తీసుకోవాలని కోరారు...

